తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 18-04-2025 | పేజీ :-20

## భూవివాదాలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి చట్టానికి రూపకల్పన

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతికి అంకురార్పణ
- గతంలో రైతుల హక్కుల్ని పెత్తందార్ల కాళ్ల వద్ద తాకట్టు పెట్టేలా ధరణి మాయాజాలం
- రాబోయే రోజుల్లో సాగు భూములకు పక్కాగా హద్దులు నిర్ణయించేందుకు కసరత్తు



2లో

# బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల పండుగకు

**27 వ తేదీ చలో వరంగల్**

**బిఆర్ఎస్ రథం ప్రారంభం చేసిన బాసు హనుమంతు నాయూడు**

**పది సంవత్సరాల్లో కెసిఆర్ చేసినటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళనున్న బాస్ హనుమంత నాయుడు**

**గద్వాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 17:**ఈ నెల 27 వ తేదీ వరంగల్ లో జరిగే 25 యేండ్ల బిఆర్ఎస్ పార్టీ పండుగకు భారీ సంఖ్యలో జన సమీకరణ కొరకు బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇన్ ఛార్జ్ బాస్ హనుమంతు నాయుడు ముందుగా కుల దైవనికి మొక్కులు చెల్లించుకొని రథ యాత్ర ద్వారా ప్రచారంచేపట్టారు.గురువారం రోజు నుండి బిఆర్ఎస్ పార్టీ తరుపున మండలల వారీగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాలలో చేసినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలోకివెళ్లానున్నారు.ఈ కార్యక్రమంలో అయనతో పాటు సీనియర్ టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు మోనేష్, తదితరులు పాల్గొన్నారు.





# గాలి వాన బిభత్సం

- నేలకొరిగిన విద్యుత్ స్థంబాలు ...తెగి పడిన విద్యుత్ వైర్లు,
- గ్రామాలకు కరెంటు సరఫరా బంద్,
- వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజల విన్నపం





**ధారూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రానికి సుమారు పది కిలో మీటర్ల దూరంలోని ఉన్న నాగసముందర్ గ్రామంలో గురువారం సాయంత్రం సుమారు ఇరువై నిమిషాల పాటు గాలి వాన బీభత్సంతో విద్యుత్ స్థంబాలు విరిగి,కరెంటు వైర్లు తెగి,పడి నాగ సముందర్ గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.గ్రామంలో సాయంత్రం సుమారు 4 గంటల నుండి 4.30 నిమిషాల వరకు గాలి వాన బీభత్సంతో గ్రామ సమీపంలో నాలుగు విద్యుత్ స్థంబాలు,రైతు వేదిక సమీపంలో విద్యుత్ స్థబలతో పాటు విద్యుత్ వైర్లు తెగిపడి విద్యుత్ సరఫారా నిలచిపోయింది.దీంతో ఏలాంటి ప్రమాదం జరుగలేదు.

- మానవత్వం చాటుకున్న యువకులు,

నాగసముందర్ గ్రామంలో కురిసిన భారీ వర్షానికి చెట్లు విరిగి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిపై పడిపోయి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కావడంతో వర్షం సైతం లెక్కచేయకుండా గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కొంపల్లి శ్రీకాంత్,చేన్నగాళ్ల వెంకటేశం,చెట్టు కొమ్మలను తొలగించారు.

- **కూలిన ఇల్లు లబోదిబోమంటున్న యజమాని,**

ఈదురు గాలులతో వడగండ్ల వానతో నాగసముందర్ గ్రామానికి చెందిన నిరటి రాములమ్మ ఇల్లు కూలిపోయింది. ప్రభుత్వం సహకరించి తనకు న్యాయం చేయాలని కోరారు.



## కూలీలకు వంద శాతం పని దినాలు కల్పించాలి

**అలంపూర్, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) :** ఉపాధి హామీ కూలీలకు 100% పని దినాలు కల్పించాలని అతను కలెక్టర్ నరసింహారావు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో కూలీల డిమాండ్ ను బట్టి పని దినాలు కల్పించాలని ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలనీ, ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలనీ అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా మైక్రో ప్లాన్లు సిద్ధం చేసి, లేబర్ మోబిలైజేషన్‌కు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు హాజరు అయ్యేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీఓలు పద్మావతి, భాస్కర్,కేజీబీవీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కింద పడి కూలి మృతి

**-పనికి పిలిచినవారు పట్టించుకోలేదని రాస్తారోకో**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఐతోల్ గ్రామంలో భవన నిర్మాణ పనికి వెళ్లిన సంపంగి రాములు (32) ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దకొత్తపల్లి మండలం వెన్న చర్ల గ్రామానికి చెందిన సంపంగి రాములు కూలి పని కోసం నాగర్ కర్నూల్ లోని కూలీల అడ్డాకు వచ్చాడు.కాగా లక్ష్మారెడ్డి అనే వ్యక్తి ఐతోల్ గ్రామంలో నిర్మిస్తున్న ప్రైవేట్ పాఠశాల భవనం నిర్మాణ పనులకు కూలికి తీసుకెళ్లాడు ఉదయం 11 గంటల ప్రాంతంలో సిమెంట్ సంచిని మొదటి అంతస్తు పైకి తీసుకువెళ్లే క్రమంలో కాలుజారి కింద పడడంతో అక్కడికక్కడే సంపంగి రాములు మృతి చెందినట్లు తెలిపారు.ఇదిలా ఉండగా నిర్మాణ పనులకు తీసుకువెళ్లిన సదరు యజమానులు కూలి మృతి చెందినా పట్టించు కోలేదని గురువారం రాత్రి ప్రభుత్వ జిల్లా జనరల్ ఆస్పత్రి ముందు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని సముదాయించి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ఒప్పించి రాస్తారోకోను విరమింప చేశారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## భూవివాదాలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి చట్టానికి రూపకల్పన

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి చట్టం 2025 పైన రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన 'భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ వాకిట శ్రీహరి గారు రెవెన్యూ యంత్రాంగాన్ని కోరారు. తెలంగాణలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని స్పష్టం చేశారు. ఆధార్ తరహాలో భవిష్యత్‌లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకొస్తామని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి శుభసందర్భంగా ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూ భారతి చట్టం, భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి గారు శిల్ప కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజలకు అంకితం చేశారు అని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా తొలి విడత భూ భారతిని మక్తల్ మండలాల్లో చేపడుతునము. ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉంది అని అన్నారు. రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువలో ఉంచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. అందుకోసమే 10954 గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నాం. గత పాలకుల తరహాలో రెవెన్యూ సిబ్బందిని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టే ఆలోచనకు ప్రజా ప్రభుత్వం వ్యతిరేకం. అవినీతికి పాల్పడే వ్యక్తులపైన కఠినంగా వ్యవహరిస్తాం.కానీ వ్యవస్థపై కాదు. ఎంతో మంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం తెచ్చాం. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి విజ్ఞప్తులను తీసుకుని వాటిని పరిష్కరించాలి... ప్రభుత్వలక్ష్యం నెరవేరాలంటే రెవెన్యూ సిబ్బంది మాత్రమే ఆ పనిని చేయగలరు. రెవెన్యూ సిబ్బంది రైతాంగానికి రెండు కళ్ల లాంటి వారు. రెవెన్యూ శాఖపైన కొందరు సృష్టించిన అపోహలను తొలగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది అని అన్నారు... ఆర్ ఓ ఆర్ భూమి హక్కుల పరిరక్షణ, రిజిస్ట్రేషన్ ముటేషన్ జరుగుతాయని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటేషన్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ తహసీల్దార్ సతీష్ కుమార్ , ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,యువ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.





## టైర్ పంచర్ డబ్బాలో అగ్ని ప్రమాదం

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపూర్ రోడ్ లో శ్రీనివాస హాస్పిటల్ ముందు పంచర్ డబ్బా లో అగ్ని ప్రమాదం జరిగింది.అగ్నిమాపక సిబ్బందికి తెలుపడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడం తో పెను ప్రమాదం.తప్పింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఆలయ నిర్మాణానికి రూ లక్షల విరాళం అందజేత



**నర్వ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి ::** నర్వ మండల పరిధిలోని పెద్ద కడ్మూర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ జములమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి రాయికోడు గ్రామానికి చెందిన నర్వ పి ఎ సి ఎస్ చైర్మన్ లంకాల శ్రీనివాస్ రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని గురువారం ఆయన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం నిర్మాణం పూర్తికావడానికి, ఆధ్యాత్మికత పై మమకారం తో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విరాళాన్ని అందజేసిన శ్రీనివాస్ రెడ్డి ని పెద్ద కడుమూరు గ్రామస్తులు పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్,తెలుగు పెద్దన్న,డీలర్ వెంకటయ్య లు శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు.

## గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నర్వ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** ప్రభుత్వము సరఫరా చేస్తున్న ఉచిత గాలికుంటు నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్వ మండల పశువైద్యాధికారి డాక్టర్ గడ్డం శరత్ చంద్ర నాయుడు తెలిపారు.గురువారం నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను వేయడం జరిగిందన్నారు. ముందస్తుగా నివారణ టీకాలు వేసుకోవడం ద్వారా పశువులను వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు.టీకాలు వేయించక పోతే పశువులకు నోటిలో, గిట్టల మధ్య పుండ్లు,నోటిలో జొళ్ళు కార్చడం తో పాటు జ్వరం వచ్చి చనిపోయే అవకాశం ఉంటుంది.కాబట్టి మండల కేంద్రంలోని రైతులతో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ట్రాక్టర్ బోల్తా.. ఒకరు మృతి. మరో ఇద్దరి పరిస్థితి విషమం.

**ఏప్రిల్ ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలో ని మండల కేంద్రమైన కల్హేర్ కు జాతీయ రహదారి నిజాంపేట్ వద్ద గురువారం ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందారు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. శాఖాపూర్ గ్రామానికి చెందిన గడ్డమీద అశోక్(35) ట్రాక్టర్లో ధాన్యాన్ని దగ్గరలోని గోదాం తరలిస్తుండగా ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ట్రాక్టర్ కింద పడి అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ పైన ఉన్న లక్ష్మయ్య, బాలరాజుకి తీవ్ర గాయాలు కాగా నారాయణఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షేత్రగాత్రులైన ఇద్దరి పరిస్థితి చాలా విషమంగా ఉండడం వలన సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు అని బంధువులు తెలిపారు.. నారాయణఖేడ్ సంబంధించిన పోలీస్ జరిగిన ప్రమాదంపై పూర్తి వివరాలు. విచారణ చేస్తున్నట్లు వారి బంధువులు చెప్పడం జరిగింది .

## జవహర్ నగర్ లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్న సహకారంతో రూ.15 లక్షలతో వేసిన సిసి రోడ్డును ఏఈ రాధాకృష్ణ, స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. అనంతరం కాలనీవాసులు రోడ్డు వేసినందుకు కార్పొరేటర్ కి సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. రాము ముదిరాజ్, ఎస్ఆర్ఎంటి వెంకటేష్, శ్రీనివాస్, జితేందర్, కీర్తి, ఉమారాణి, చిట్టి, జయమ్మ, ఉమాడి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## అత్యాధునిక హాలిడే రిసార్ట్స్ ప్రారంభించిన స్టెర్లింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** దేశ వ్యాప్తంగా ప్రాముఖ్యమైన అటవీ ప్రాంతాల్లో 14 రిసార్ట్లను స్థాపించి ప్రముఖ వైల్డ్ లైఫ్ హాస్పిటాలిటీ బ్రాండ్లలో ఒకటిగా స్టెర్లింగ్ నిలిచిందని స్టెర్లింగ్ హాలిడే రిసార్ట్స్ ఎండీ, సీఈఓ విక్రమ్ లల్వానీ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇటీవలే మహారాష్ట్రలోని టిపేశ్వర్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో స్టెర్లింగ్ హాలిడే రిసార్ట్స్ అత్యాధునిక లగ్జరీ వైల్డ్ లైఫ్ రిసార్ట్ను ఏడెకరాల్లో ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటకాలు అందుబాటులో ఉంటాయన్నారు. రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి టీవీఎన్ రావు, పాలవెల్లి సీపీఆర్ ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన సీపీ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ వన్యప్రాణి పటంలో టిపేశ్వర్ ఒక రహస్య రత్నం అన్నారు.

# ఈ చట్టవిరుద్ధ చర్యలకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ భయపడరు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ ప్రభుత్వం చెక్కుచెత్తల్లో ఈడీ కక్షపూరితంగా ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్లో చేర్చడాని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు,గౌరవ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు హైదరాబాద్ ఈ.డి కార్యాలయం నందు నిర్వహించిన ధర్నాలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్.బిజెపి ప్రభుత్వం రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటోందని,ఈడీ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపించబడ్డాయని ,బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపక్షాలను అణచివేయడానికి దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని,గాంధీ కుటుంబాన్ని కల్పిత కేసులతో లక్ష్యంగా చేసుకుంటున్నారని,నేషనల్ హెరాల్డ్ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపించబడినవని, కాంగ్రెస్ నాయకత్వంపై ప్రతీకారంలో భాగమని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మా పార్టీ మా సొంత ప్రచురణకు నిధులు ఇస్తే మనీలాండరింగ్ కేసు ఎలా నమోదు చేయవచ్చు? అని మంత్రులు ప్రశించారు.దేశవ్యాప్తంగా కులగణన కోసం రాహుల్ గాంధీ డిమాండ్ చేయడంపై కేంద్ర ప్రభుత్వం భయపడుతున్నట్లు మంత్రులు తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులపై దాదాపు 95 కల్పిత కేసులు నమోదు అయ్యాయని,ఇది రాజకీయ లాభం కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నట్లుగా అభివర్ణించారు.ఈ కేసులు అసమ్మతి స్వరాలను బెదిరించడానికి మరియు నిశ్శబ్దం చేయడానికి ఉద్దేశించిన వర్గవాద సాధనాలు తప్ప మరొకటి కాదు అని అన్నారు. సోనియా గాంధీ కుటుంబాన్ని దేశం కోసం త్యాగానికి చిహ్నంగా అభివర్ణిస్తూ,రాజకీయ ప్రేరేపిత కేసులతో వారిని హింసించినందుకు భారత ప్రజలు బిజెపిని క్షమించరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,మహిళా సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఈడీకి వ్యతిరేకంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నిరసన

**నాంపల్లి ఈడి కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరిన కూకట్పల్లి కాంగ్రెస్ నేతలు**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ చార్జ్షీట్లో చేర్చిన ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ వద్ద మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా సమీకరమయ్యారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈడీ ఆఫీసు ముట్టడికి కార్యకర్తలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు బీజేపీ అవి జేబు సంస్థలుగా మారుస్తోందని మండిపడ్డారు. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూకట్పల్లి నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు “ఈడీ డౌన్ డౌన్”, “మోడీ డౌన్ డౌన్”, “అమిత్ షా డౌన్ డౌన్” నినాదాలు చేస్తూ నాంపల్లి ఈడీ కార్యాలయంపై ముట్టడికి బయలుదేరారు. ఈ నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సాదు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రేష్మ నాయుడు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మేకల రమేష్, మగ్దూం భాయ్, నితీష్ గౌడ్, శివ చౌదరి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐటి అసోసియేషన్ అధ్యక్షుడిగా తూము వినయ్ కుమార్ ఎన్నిక



**బాలానగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ 118 పరిధిలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ ఐటి అసోసియేషన్ అధ్యక్షునిగా తూము వినయ్ కుమార్ ఎన్నికైన సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మాజీ సంయుక్త కార్యదర్శి అశోక్ చారి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరించి బీదవారికి సహాయం చేసే గుణం ఉన్న నాయకుడు తూము వినయ్ కుమార్ అని అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యక్రమాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తూము వినయ్ తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా వినయ్ ను నరసింహ చారి, అనిల్ చారి, కలిసి పలువురు అభినందనలు తెలిపారు.

## దివ్యాంగులకు ఉపాధి పనులు కల్పించాలి: ఎన్ పి ఆర్ డి. జిల్లా అధ్యక్షులు బసవరాజ్ పాటిల్..



**ఏప్రిల్. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో జిల్లా ఎన్ పీ ఆర్డీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎన్ పి. ఆర్. డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య అన్నారు. సంగారెడ్డి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ పెంచాలన్నారు. ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు జాబ్ కార్డు ఇచ్చి వంద ఏభై రోజులు పని కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న పెన్షన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ డివిజన్ నాయకులు సిరిగా పూర్. నిజాంపేట్. కల్హే ర్. పలు మండలాలకు చెందిన నాయకులుపాల్గొన్నారు.



## తనిఖీల్లో పట్టు బడ్డ ఎండు గంజాయి.

**ముని పల్లి ఏప్రిల్ 17(ప్రజా జ్యో తి న్యూస్):** జాతీయ రహదారి 65 పైనగల కంకోల్ టోల్ ప్లాజా వద్ద గురువారము రోజున ఉదయం వాహనాలను ముని పల్లి పోలీసులు తనిఖీ చేస్తుండగా ఎండు గంజాయి దొరికినట్లు యస్ ఐ రాజేష్ యక్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ నుండి హైద్రాబాద్ వైపు వెళుతున్న ఒక మారుతి సుజికి కారు నంబర్ టి యస్ 08%బ్రైవ్%8337 గలదా నిలోనలుగురు వ్యక్తులు ఎండు గంజాయిని తరలిస్తున్నారని వచ్చిన నమ్మదగిన పిర్యాదు మేరకు సిబ్బంది జి.గోపాల్, హెడ్ కానిస్టేబుల్ ల్లు ,కానిస్టేబుల్లు యం డి హనీఫ్,పాండు,సంతోష్,భవాని,సునిల్,లతో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎండు గంజాయి పట్టివేయటము జరిగిందని తెలిపారు.వివరాల ను విచారించగా వారి పేర్లు వత్సల్ రామ్ శెట్టి,ఆకాష్,అజయ్ దేశ్ముక్,సోహెల్ ,అని తెలిపారని వివరించారు. ఇట్టి గంజాయిని బీదర్ లోని ఇరానీ గల్లీలో కొనుగోలు చేసి నట్లు,హైదారాబాద్ కు విక్రయానికి తీసుకెళ్ళుతున్నట్లు తెలిపారని వివరించారు.ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.జైలుకు తరలించడం జరిగిందని ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.గంజాయి పట్టివేత కు చా చక్యంగా పట్టుకొని సహకరించి న పోలీస్ సిబ్బందిని కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేష్ అభినందించినట్లు తెలిపారు.ఫోటోలు.

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ.డీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ మరియు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై బిజెపి, నరేంద్ర మోడీ ఈడి పేరుతో రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో టీపీసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్,టీపీసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వ నాథం,టీపీసీసీ టీపీపీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఎన్. ఎమ్.సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు, యువజన నాయకులు, ఎన్ ఎస్ యుఐ నాయకులు, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, మైనారిటీ నాయకులు మరియు మహిళ నాయకులు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు .



# దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో బెదిరిస్తున్నావా మోడీ?

- అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు
- ప్రతిపక్షాల గొంతును అణిచివేసేందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను లక్ష్యంగా చేసుకున్నారు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడానికి నిరసనగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడి కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుంది. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ, ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీ ని, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. ఇది పూర్తిగా బోగస్ ఛార్జ్ షీట్, బోగస్ కేసు. వాస్తవం ఏమిటంటే,12 సంవత్సరాల నాటి కేసులో ప్రభుత్వం 365వ రోజున ఎటువంటి ఆధారాలు లేనందున ఛార్జ్ షీట్ దాఖలు చేయాల్సి వచ్చిందని, ఆ కేసులో ప్రభుత్వం మనీలాండరింగ్ అభియోగం మోపింది, అక్కడ ఒక్క పైసా కూడా మార్పిడి చేయబడలేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు, ఇవ్వలేదు, ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదు. అనే కేసులో బిజెపి అవినీతి ఆరోపణలు చేస్తోంది. ఒక్క ఆస్తి కూడా బదిలీ చేయబడలేదు. యంగ్ ఇండియన్ అనేది లాభాపేక్షలేని - సెక్షన్ 25 కంపెనీ, ఇది దాని వాటాదారులలో ఎవరికీ డివిడెండ్ లేదా జీతం చెల్లించదు. నెహ్రూ జీ దేశం కోసం మూడు వార్తాపత్రికలను ప్రారంభించారు. - నేషనల్ హెరాల్డ్, నవజీవన్, క్వామి ఆవాజ్ నెహ్రూజీ కాలంలో ప్రారంభమైన ఒక వార్తాపత్రిక క్రమంగా ఆర్థికంగా బలహీనపడింది, కాంగ్రెస్ దానిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించింది, అందులో అవినీతి ఎక్కడ ఉంది అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ తప్ప మరే ఇతర పార్టీపైనా వారు ఎందుకు కేసులు పెట్టరు? బిజెపిలో చేరిన తర్వాత ఈడీ, సీబీఐ కేసులు నమోదైన వారికి ఏమైంది? ఎన్నికేసుల్లో ప్రాసిక్యూషన్ జరిగింది? దేశంలో ఎవరిపైన ఈడీ కేసులు ఉన్నాయో, వారు బీజేపీలో చేరిన వెంటనే వారి కేసులు మూసివేశారు. దీన్ని బట్టి చూస్తే ఈడీ ఒక చిలుక అని, అది బీజేపీ కోసం పనిచేస్తుందని తెలుస్తోంది. దేశం కోసం లెక్కలేనన్ని త్యాగాలు చేసిన కుటుంబంపై ఈర్ష్య తీసుకోవడం బిజెపి రాజకీయ ఎజెండా, ప్రతీకార స్ఫూర్తి కనిపిస్తుంది అన్నారు. అధికార మత్తులో ఉన్న మోడీ ప్రభుత్వం, ఈడి ద్వారా ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోంది. పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా నిరాధారమైన కేసులు మోపుతూ వారిని వేధిస్తున్నారు అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది ఇది ఎల్లకాలం నడవదు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేద్దాం అన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చేవెళ్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంథాలయ చైర్మన్

**చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** ర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో చేవెళ్ల నియోజకవర్గం ఇందిరమ్మ కమిటీ సభ్యుల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇందిరమ్మ కమిటీ ఇంచార్జ్ డి సి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాన్ని సొంతింటి కలను సహకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన పేద ప్రజలకు పారదర్శకంగా పంపిణీ చేయాలని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్యానికి లలో భాగంగా అన్ని పథకాలను ముందుకు తీసుకు వస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. గ్రామాలలో నిరుపేదలు ఎవరు వారి ఇంటి స్థితిగతులు తెలుసుకొని జాబితా సిద్ధం చేయాలని సభ్యులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు



జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే దేశంలో ఎక్కడలేని విధంగా ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, మున్సిపల్ చైర్మన్ పూర్ణచందర్, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్లు పాండు యాదవ్, లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, ఐదు మండలాల అధ్యక్షులు, ఐదు మండలాల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ, వివిధ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వనేతలు తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిదులు, విద్యా శాఖ అధికారులారా వినండి..



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** ఇంకా ఎంత మంది పిల్లలు యువకుల ప్రాణాలు పోతే కాని మీలో చలనం రాదా? వేసవికాలం వచ్చిందంటే చాలు చెరువులు, కుంటలు, నదులలో దిగి పిల్లలు యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు..పిల్లలు నిండు ప్రాణాలను అరికట్టాలంటే విద్యార్థి దశ నుండే ఈత ను ఒక పాఠ్యాంశంగా చేర్చి బోధన చేయాలి.. ఈత నేర్చుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కాళ్ళు చేతులు ఆడిస్తూ ప్రమాదం నుండి బయట పడవచ్చు, ఈత పై అవగాహన లేని పిల్లలు భయంతో నీరు తాగి మునిగిపోయి ప్రమాదాలకు గురైవుతారు.ఆసమయంలో పైనయున్నవారు తాడు కర్ర, చున్నీ, దోతి లాంటి సాధనాలను అందిస్తే వారిని కాపాడవచ్చు అనే విధంగా విద్యారులకు బోధించి.. పెద్దల సాయంతో ఈత నేర్చుకున్నచో పరీక్ష లలో అధనంగా 2 మార్కులు ఇస్తామని ప్రభుత్వం ఉద్యోగాల కొరకు ప్రయత్నించే వారికి ఈత, రావాలి అని ప్రభుత్వం ప్రోత్సహిస్తే భావి ఫౌరుల ప్రాణాలను రక్షించగలరు.. ఈ విషయంపై గత 20 సంవత్సరాలుగా పోరాడుతున్న సామాజిక అవగాహనతో పోరాడుతూ గత ముఖ్య మంత్రులయిన వైస్సార్, కెసిఆర్ మరియు అధికారులకు 30జిల్లా కలెక్టర్ లకు ఎంఎల్ఏలకు ఎమ్మెల్సీ, లకు, వినతిపత్రాలు అభ్యర్ధనలు ఇచ్చుచున్నాను, కాని ఫలితం శూన్యం.. ఖమ్మంలో సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.. ఈ విధంగా ఒక నివేదిక ప్రకారం ఈత ఒక సాధన అని తెలియక రెండు తెలుగు రాష్ట్రాల లో 1000 నుండి 1200 మంది ఇక దేశంలో 30 వేల నుండి 50 వేల మంది విద్యార్థుల యువకుల ప్రాణాలు కేవలం ఈత రాక చనిపోతున్నారు..... ఈతకు వెళ్లిన పిల్లల మరణంతో కన్న తల్లిదండ్రుల కడుపుకోత మిగిలిస్తున్నారు.. ఇప్పటికైన ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ మీ సామాజిక కార్యకర్త .. రవీందర్.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**పర్యటనను విజయవంతం చేయండి**

**ఏఐటియుసి, సిపిఐ నాయకుల పిలుపు**

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** ఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం ఈనెల 19 శనివారం నాడు షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్లో నిర్వహిస్తున్న సమావేశానికి శాసనమండలి సభ్యులుగా ఎన్నికైనటు వంటి భారత కమ్యూనిస్టు పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని ఆ సందర్భంగా నియోజకవర్గ ప్రాంతంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని ఘనంగా సన్మానించాలని షాపూర్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా సిపిఐ ఏఐటీయూసీ నాయకులు కార్మికలో కానికి పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం 2గంటలకు షాపూర్ నగర్ కు వస్తున్నారు, సాయంత్రం జగద్గిరిగుట్టకు వస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, నియోజకవర్గం అధ్యక్షులు హరినాథ్ రావు,నాయకులు జంబూ పాల్గొన్నారు



# మానవత్వం చాటుకున్న ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి ) :** పోలీసులంటే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించడమే కాదని సందర్భాన్ని బట్టి తాము కూడా సాటి మనిషి పట్ల మానవత్వం చాటుకుంటామని చాటి చెబుతున్నారు ఆ ఇన్స్పెక్టర్. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం డిసెంబర్ 13న మహేశ్వరం మండలం మన్సాన్ పల్లి గ్రామానికి చెందిన బైరమోని శేఖర్, లక్ష్మమ్మ దంపతులకు శంషాబాద్ మండలం గొల్లపల్లి దగ్గర జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల ఇద్దరి కాళ్లు విరిగిపోవడం జరిగింది.దీంతో వారి కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారింది. దీంతో వారి కుమారుడు శివ (10) మహేశ్వరం మండల కేంద్రంలో ప్రతి షాపు వద్దకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో తమ తల్లిదండ్రుల రెండు కాళ్లు విరిగిపోయాయని దయతో తనకు ఏదైనా పని ఇప్పిస్తే చేస్తానని షాపు యజమానులను ప్రాదేయపడ్డారు. దీంతో ఒక షాపు యజమాని మహేశ్వరం పోలీసులు చెబితే పనిలో పెట్టుకుంటామని చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. తమ పరిస్థితిని మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్ దృష్టికి తీసుకువెళ్లగా మానవతా దృక్పథంతో ఆలోచించి ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబాన్ని తమ వంతు ఉడతా భక్తిగా ఏదైనా సాయం చేయాలని ఉద్దేశంతో మన్సాన్పల్లి లోని వారి నివాసానికి వెళ్లి బియ్యం, కిరాణం సరుకులు, పదివేల రూపాయల నగదును వారికి అందజేశారు. చదువుకుని భావి భారత పౌరులుగా ఎదగాల్సిన పిల్లలు షాపుల్లో కూలీ పని తప్పని, వారి పిల్లలు చదువుకోవడానికి తన వంతుగా సహకారం అందిస్తానని, గ్రామ పెద్దలతో మాట్లాడి రెండు కాళ్లు కోల్పోయిన ఆ దంపతులకు ఆర్థికంగా చేయూత అందించాలని గ్రామ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చి తమ వంతు సాయం అందించిన ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ను మహేశ్వరం ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో బి.దత్తు నాయక్, నేనావత్ రాజు నాయక్, డి శివకుమార్, నరసింహ యాదవ్, మర్యాద రాఘవేందర్ రెడ్డి, రవి నాయక్ పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయం: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చలో వరంగల్ సభ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాటుగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఛలో వరంగల్ సభ విజయవంతంపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల కాలంలో బంగారుమయంగా మార్చారని అన్నారు. స్వల్ప ఓటు శాతంతో మనం అధికారాన్ని కోల్పోయినా అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఇంతలా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారే స్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిగోట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. చలో వరంగల్ పేరుతో పార్టీ నిర్వహిస్తున్న 25వ రజోత్సవ వేడుకల కార్యక్రమానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుంచి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత క్యాడర్ సత్తా అని తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వారి సంఖ్యలో బయలుదేరి వెళ్లాలి. పార్టీకి వెన్నెముకైనా కార్యకర్తలు రాబోయే రోజుల్లో స్థానికంగా ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బంగారు మయంగా చేసిందని, 16 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలు చూశారని, భవిష్యత్తు అంతా మనదేనని అన్నారు. అంతకముందు తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేషన్, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పాక్స్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ తొలి 3డీ ప్రింటెడ్ సైనిక నిర్మాణం ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** పూర్తి స్వదేశీ సాంకేతికతతో సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా లేహ్‌లో సముద్ర మట్టానికి 11 వేల అడుగుల ఎత్తులో దేశ తొలి 3డీ ప్రింటెడ్ రక్షణాత్మక సైనిక నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. ఐఐటీ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ కేవీఎల్ సుబ్రమణ్యం మార్గదర్శనంలో సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, ఐఐటీ హైదరాబాద్ బృందాలు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే ప్రత్యేక 3డీ ప్రింటింగ్ సాంకేతికతను అభివృద్ధి చేశాయని సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ సీఈఓ ధ్రువ్ గాంధీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత సైన్యం తరపున ప్రాజెక్ట్ ప్రబల్‌లో భాగంగా ఐఐటీ పీహెచ్‌డీ విద్యార్థి అరుణ్ కృష్ణన్ ఇందుకు సహకారంతో ఈ నిర్మాణాన్ని చేపట్టామన్నారు.



అత్యంత ఎత్తైన ప్రదేశాలు, తక్కువ ఆక్సిజన్ ఉన్న ప్రాంతాల్లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 3డీ నిర్మాణంగా ఇది గుర్తింపు పొందిందన్నారు. సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ ఎండీ హరికృష్ణ జీడిపల్లి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ మేక్-ఇన్-ఇండియా సంకల్పాన్ని కలగలిపి భవిష్యత్ సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తుందన్నారు. ప్రపంచంలోనే తొలి 3డీ ముద్రిత వంతెనను, మొదటి 3డీ ముద్రిత ప్రార్థనా మందిరాన్ని నిర్మించిన ఘనత తమకే దక్కిందన్నారు.



# రవీందర్ యాదవ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం

**తెలంగాణ భవన్ లో ప్రత్యేకంగా కలిసిన రవీందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నుంచి భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలను తీసుకురావాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ కు సూచించారు. గురువారం తెలంగాణ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నుంచి పార్టీ సభను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరిని తీసుకురావాలని సూచించారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లుగా రవీందర్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలిపారు. ఇప్పటికే పలు సమావేశాలను నిర్వహించామని,ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. శేరిలింగంపల్లి గులాబీ దండును చూపిస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణ కోసం పని చేసే పార్టీ భారాస అని, ప్రత్యేక రాష్ట్రంను సాధించి అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని రవీందర్ యాదవ్ అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో పెద్ద ఎత్తున శేరిలింగంపల్లి నుంచి ప్రజలు తరలి రావాలన్నారు. ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ముందుండాలని ప్రత్యేకంగా రవీందర్ యాదవ్ కోరారు.

## ఇక్రిసాట్‌లో చిరుత పట్టివేత

**సంగారెడ్డి , ఏప్రిల్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ఆర్‌సీపురం వద్ద వున్న అంతర్జాతీయ పంటల పరిశోధనా కేంద్రం ౹ ఇక్రిసాట్ పరిసరాల్లో చిరుత పులి సంచారం కలకలం రేపింది. చిరుతను చూశామని ఇక్రిసాట్ అధికారులు, స్థానికులు తెలపడంతో అటవీశాఖ తక్షణమే స్పందించింది. అధికారులు అక్కడ బోన్లు ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. అత్యాధునిక టాప్ కెమెరాల ద్వారా చిరుత కదలికలను గుర్తించిన అధికారులు, గురువారం తెల్లవారుజామున బోనులో చిరుతను విజయవంతంగా బంధించారు. అనంతరం అటవీశాఖ అధికారులు ఆ చిరుతను జాగ్రత్తగా హైదరాబాదులోని నెహ్రూ జూ పార్క్‌కు తరలించారు.

ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు మాట్లాడుతూ... ప్రజలు అప్రమత్తంగా ఉండడం వల్లే ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకుండా నివారించగలిగాం అని తెలిపారు. చిరుత ఆరోగ్యంగా ఉందని, ప్రస్తుతానికి జూ పార్క్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా అటవీ అధికారి శ్రీధర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు .



# వీడ్కోలు వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని చాలా కీలకంగా వ్యవహరిస్తూన్నాయని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకై ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించబడిన మండల్ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ, పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు దేవదాస్, ఆశ్రఫ్, మౌనిక,వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

**- డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి**

**- బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ పోస్టల్ విడుదల**



**చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ఏప్రిల్ 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ పోస్టర్లను స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో సంబంధ వర్గాలు సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారని నేడు కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీల ఊసే లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో కేవలం అధికారం మాత్రమే పోయిందని, ప్రజల గుండెల్లో అభిమానం పోలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ రాష్ట్రం కోసమని అలాంటి పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీని విజయవంతం చేయడానికి చేవెళ్ల నియోజకవర్గం వర్గానికి చెందిన గులాబీ శ్రేణులు దండుగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశమోల ఆంజనేయులు, నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మాజీ సర్పంచులు నరహరి రెడ్డి, జంగారెడ్డి, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, మాధవరెడ్డి, గుడుపల్లి శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేష్, కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, శేరి రాజు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, మాణిక్య రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న, మంగలి వెంకటేష్, కృష్ణ, దర్శన్, సత్తయ్య, మాణిక్యం, ముకరం రాజు, పాండు, శ్యామ్ రావు, సుదర్శన్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో బస్తీ చలో కార్యక్రమములో బిజెపి నాయకులు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ 108 లో రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చేలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ ఇన్చార్జులు వి కేశవ రావు,రాధాకృష్ణ యాదవ్ ,వీరయ్య చారి సమక్షంలో స్వచ్ఛభారత్ భాగంగా మియాపూర్ న్యూ కాలనీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని శుద్ధి చేయడం జరిగింది గవర్నమెంట్ పాఠశాలను సందర్శించడం జరిగింది అక్కడ సమస్యలను ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. అంగన్వాడి సందర్శించడం జరిగింది అక్కడ సమస్యలను కూడా తెలుసుకోవడం జరిగింది. ఓంకార్ నగర్ లోని దళితవాడను సందర్శించడం జరిగినది అక్కడ వారి సమస్యలను నీరు డ్రైనేజీ కరెంటు రోడ్లు మొదలగున సమస్యలు వివరించడం జరిగింది. శక్తి కేంద్రం ఇన్చార్జి బూత్ అధ్యక్షుని ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. దళిత నాయకుడు పారానంది నాగుల్ ఇంటిదగ్గర భోజన వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అక్కడే భోజనాలు చేయడం జరిగింది పార్టీకి సంఘానికి సేవ చేసిన ప్రముఖులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్ ఆకుల మహేష్ మాణిక్యరావు గుండె గణేష్ జి మల్లేష్ అంజయ్య విజేందర్ సింగ్ మన్య సురేష్ ప్రభాకర్ జె శీను మన్యం భాషా పత్తి శివ రవికాంత్ పాపయ్య జె రాము డేవిడ్ డి ప్రసాదు ఏసుబాబు అప్పారావు చోటా రామ్ గణేష్ శ్రీనివాస్ రెడ్డి గుండె శంకరయ్య, రాహుల్ పాల్గొన్నారు.

# అమిలోయిడోసిస్ నిర్ధారణ పరీక్షను ప్రారంభించిన డా.లాల్ పాథ్ ల్యాబ్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ స్థాయి రోగనిర్ధారణను భారత దేశానికి తీసుకురావడమే లక్ష్యంగా డయాగ్నొస్టిక్ హెల్త్ కేర్ రంగంలో అగ్రగామి ఐన డాక్టర్ లాల్ పాథ్ ల్యాబ్స్ లిమిటెడ్(డీఎల్ పీఎల్) లేజర్ క్యాప్చర్ మైక్రోడిసెక్షన్, మాస్ స్పెక్ట్రోమెట్రీ సాంకేతికతల ద్వారా అమిలోయిడ్ టైపింగ్ ను ప్రవేశపెట్టినట్టు డాక్టర్ లాల్ పాత్ ల్యాబ్స్ సిఇఒ శంఖ బెనర్జీ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది వివిధ రకాల అమిలోయిడ్ ప్రొటీన్లను ఖచ్చితంగా గుర్తించగలిగే ఒక అధునాతన పరీక్ష అన్నారు. ఈ పురోగతితో డీఎల్ పీఎల్ దక్షిణ ఆసియాలో ఈ ప్రత్యేకమైన పరీక్షను అందించిన మొదటి డయాగ్నొస్టిక్ చైన్ గా గుర్తింపు పొందిందన్నారు.



# హిమోఫిలియా ప్రమాదకరం

**నందిగామ, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):** హిమోఫిలియా ఎంతో ప్రమాదకరం అని షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఏప్రిల్ 17 ప్రపంచ హిమోఫిలియా దినం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు యుపిహెచ్ సి షాద్ నగర్ దగ్గర డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు ఏర్పాటు చేసిన ర్యాలీని షాద్ నగర్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ వి. విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ ర్యాలీ యుపిహెచ్ సి ఏరియాలోని ఇందిరానగర్ కాలనీలో హిమోఫిలియాను అరికట్టాలి, రక్తహీనతను అరికట్టాలి అను నినాదాలతో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ అనంతరము యుపిహెచ్ సి లో హీమో ఫెలియా గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ హిమోఫిలియా అనేది వంశపారంపర్య జన్యు పరిస్థితి, ఇది రక్తం గడ్డ కట్టే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది అని, గాయమైనప్పుడు హిమోఫిలియా లేని వారితో పోలిస్తే హీమో ఫెలియా ఉన్న వ్యక్తులు ఎక్కువగా రక్తస్రావానికి గురి అవుతారని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ప్రపంచ హేమోఫిర్యా దినోత్సవం 1989లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హీమోపిలియా ప్రారంభించింది అని, మరియు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియా స్థాపకుడు ఫ్రాంక్ స్నాపేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 17న దీన్ని జరుపుకోవడానికి ఎంపిక చేయబడింది అని, ఇది 10వ శతాబ్దంలో హిమోఫిలియా కనుగొనబడింది అని , ప్రజలు తీవ్ర ఆసక్తిని కనబరిచి ప్రారంభించారు. ముఖ్యంగా మగవారిలో రక్తస్రావం కారణంగా చిన్న గాయాలు తర్వాత మరణానికి కారణం అయ్యారని , అప్పట్లో ఈ వ్యాధి అబుల్కాసిస్ అని పిలిచేవారు అని, కానీ పరిమిత సాంకేతిక పరిజ్ఞానం కారణంగా అది నయం కాలేదు అని తెలియజేశారు. ఈ వ్యాధి ముఖ్యంగా ఐరోపా రాజ్య కుటుంబాలలో సాధారణంగా మరియు ఆస్పిరిన్ చికిత్స పొందింది, ఇది రక్తము మరింత పల్చబడి పరిస్థితి మరింత దిగజారింది. 1803లో ఫిలాడెల్ఫియా కు చెందిన డాక్టర్ జాన్ కాన్రాడ్ ఒట్టో " బ్లీడర్స్" అని పిలువబడే వ్యక్తులను అధ్యయనం చేయడం ప్రారంభించారు అని, మరియు ఇది వారి తల్లుల ద్వారా మగవారికి సంక్రమించే వంశపారంపర్య అనారోగ్యమని చెప్పారు అని, 1937లో హీమోపిలియా జన్యుపరమైన రుగ్మత రెండు రకాలుగా విభజించబడింది ఏ అండ్ బి అని, కానీ అప్పటివరకు సరైన చికిత్స కనపడలేదు. అప్పుడు డబ్ల్యూ ఎఫ్ హెచ్ పుట్టినరోజుల వ్యవస్థాపకుడు సందర్భంగా హేమో-ఫీలియా వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 17 ను ఎంచుకున్నారు అని విజయలక్ష్మి తెలియజేశారు. హీమో పీలియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు రక్తంలో ప్రోటీన్ ఉండదు అని, దీనిని గడ్డకట్టే కారకం అని కూడా అంటారు అని చెప్పారు. ఈ ప్రోటీన్ ప్లేట్ లెట్స్ తో కలిసి గాయపడిన ప్రదేశంలో రక్తస్రావం అవ్వడానికి పనిచేస్తుందని, అంటే గాయం తరువాత ఒక వ్యక్తికి ఎక్కువ కాలం రక్తస్రావం అవుతుంది అని మరియు వారు అంతర్గత రక్తస్రావానికి ఎక్కువ అవకాశం ఉంటుందని, రక్తస్రావం ఎక్కువగా ఉంటే అది ప్రాణాంతకం కావచ్చు అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.

# భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం -2025 తో రెవెన్యూ సమస్యలు సత్వర పరిష్కారం

**సంగారెడ్డి , ఏప్రిల్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** భూభారతి ఆర్ వో ఆర్ చట్టం 2025 ద్వారా రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. రైతులకు భూభారతి ఆర్వో ఆర్ చట్టం 2025 పై అవగాహన సదస్సును గురువారం సదాశివపేట మండలానికి చెందిన రైతుల కు పట్టణంలోని దుర్గా ఫంక్షన్ హాల్ లోనూ, కొండాపూర్ మండలానికి సంబంధించిన భూభారతి అవగాహన సదస్సును మల్కాపూర్ శివారులోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. గత ప్రభుత్వం అమలు చేసిన లోప భూయిష్టమైన ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుల ఇబ్బందులను శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు తీసుకొచ్చి అధికార వికేంద్రీకరణ జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు తెస్తూ ఏప్రిల్ 14వ తేదీన భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 20 25 ను అమల్లోకి తీసుకువచ్చింది అన్నారు. ఈ చట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు శాశ్వత పరిష్కారం లభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ భూభారతి 2025 చట్టం ద్వారా రైతుల సమస్యలు ఎక్కడికి అక్కడ పరిష్కారమయ్యేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు గతంలో రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు, సిసిఎల్ఏ కు వెళ్లేవారు. కానీ నూతన చట్టంలో ఎక్కడికక్కడ సమస్య పరిష్కరించేలా నూతన చట్టం రూపొందించినట్లు తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగితే కోర్టుకు వెళ్లి సమయం వృధా చేసుకోకుండా పై అధికారులకు అప్పీలు చేసుకునే అవకాశం రైతులకు నూతన చట్టం ద్వారా కలిగిందన్నారు. భూ పరిపాలనలో ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం వల్ల అనేక మార్పులు వచ్చాయన్నారు. ముఖ్యంగా రెవెన్యూ వ్యవస్థలో అధికార వికేంద్రీకరణకు నూతన చట్టందోహదపడుతుందన్నారు. ఒక రిజిస్ట్రేషన్ లేదా పౌతీ చేయాలంటే సంబంధిత అర్జీదారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు



✓ర్వే మ్యాప్ గ్రామస్థాయిలో విచారణ లాంటి కార్యక్రమాలు భూభారతిలో ఉండడం వల్ల తప్పులు జరిగే అవకాశం తగ్గిందన్నారు. దీంతో భూ పరిపాలనలో పారదర్శకత ఏర్పడు తుందన్నారు. ఈ నూతన చట్టం వల్ల సాదా బైనామాల సమస్య పరిష్కరించవచ్చన్నారు. ఏప్రిల్ 2014 ముందు ఉన్న సాదా

బై నామాలను రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గ్రామస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే వెసులుబాటు నూతన ఆర్ఓఆర్ చట్టం వల్ల ఏర్పడిందన్నారు. ఈ చట్టంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం అన్ని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు భూభారతి చట్టం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను భూభారతి చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, పౌరసరఫల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ చైర్మన్ ప్రభు మార్కెటింగ్ చైర్మన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉమా, ఎంపీడీవో లక్ష్మి, స్థానిక సదాశివపేట తహసిల్దార్ సరస్వతి, కొండాపూర్ తహసీల్దార్ అశోక్, మండల రెవెన్యూ అధికారులు, పి ఎ సి ఎస్ చైర్మన్ లు, వ్య వసాయ అధికారులు రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అందరూ సమానంగా జీవించాలన్నదే ప్రభుత్వా లక్ష్యం

- ☐ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ☐ సంగారెడ్డి జిల్లా గ్రంథాలయం లో సౌండ్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన

**సంగారెడ్డి , ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి ::** సమాజంలో అన్ని రకాల ప్రజలు సమానంగా జీవించాలని ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి జిల్లా గ్రంధాల సంస్థ ఆవరణలో దివ్యాంగుల కోసం సౌండ్ లైబ్రరీ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సమాజంలో సమానంగా జీవించాలని ప్రభుత్వ లక్ష్యమని శారీరకంగా దివ్యాంగులుగా ఉన్నవారు కూడా మిగతా వారితో సమానంగా విద్యను సమాచారాన్ని పొందడానికి హక్కు కలిగి ఉన్నారన్నారు. అందుకోసం కంటి చూపు లేని దివ్యాంగుల కోసం మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల,ట్రాన్స్ జెండర్స్ శాఖ ఆధ్వర్యంలో సౌండ్ లైబ్రరీ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సౌండ్ లైబ్రరీ లో సాంకేతిక సౌకర్యాలతో ప్రత్యేకంగా డిజైన్ చేయబడిన ఆడియో పుస్తకాలతో లైబ్రరీ పాఠశాలతో ప్రత్యేక రూపకల్పన చేసిన కంప్యూటర్లు వంటి సదుపాయాలతో దివ్యాంగులకు ఉపయోగంగా రూపొంది చనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ లైబ్రరీ ద్వారా చదువును వినిపించి, దివ్యాంగులకు విజ్ఞానాన్ని చేరవేసే అవకాశం లభించనుందన్నారు. ఈ ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ సూచించారు. పనులు నాణ్యత విషయంలో రాజీ పడకూడదన్నారు ఈ సౌండ్ లైబ్రరీ సమాజానికి ఒక స్ఫూర్తిదాయక మోడల్ గా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సౌండ్ లైబ్రరీ ఏర్పాటు కోసం బౌద్ధ మౌలిక సదుపాయాల ఏర్పడుతోపాటు వినికిడి ద్వారా విజ్ఞానం అందించే విధానాన్ని మరింత విస్తృతం చేయాలన్న లక్ష్యంతో ఈ లైబ్రరీ ఏర్పాటు చేయడం



జరుగుతుందన్నారు. ఈ లైబ్రరీ ఏర్పాటుతో జిల్లాలో ఉన్న అనేకమంది దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు పాఠకులకు ఉద్యోగాస్తులకు , విజ్ఞానార్జన పై ఆసక్తి ఉన్న వికలాంగుల ఇది ఆశాజనక మార్గం కానుంది అని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇలాంటి అవకాశాలను దివ్యాంగుల కోసం ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలని నిబద్ధతను కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి డిప్యూటీ ఇంజనీర్ దీపక్ డిసిపిఓ రత్నం వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తోలుకట్ట లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**మొయినాబాద్: ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ భూమిని నగరానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేసి నిర్మాణం చేపట్టారని సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తోలుకట్ట గ్రామస్థులు కోరుతున్నారు. ఈ మేరకు గురువారం మొయినాబాద్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తోలుకట్ట గ్రామంలోని సర్వేనంబర్ 155లో 14 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో నగరానికి చెందిన ఓ వ్యక్తి తన కుమారుడి పార్థివ దేహం పెట్టి సమాధి నిర్మించారని పేర్కొన్నారు. దీనికి పండిట్ రోహిత్ మహారాజ్ దేవస్థానము అని పేరు పెట్టి అందులోకి ఎవరిని రాకుండా భారీ గేటు ఏర్పాటు చేశాడని ఆరోపించారు. నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతం కావడంతో రాత్రిళ్లు వింత శబ్దాలు వస్తున్నాయని తెలిపారు. అందరూ భయభ్రాంతులకు గురువుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అందులో అసాంఘీక కార్యకలపాలు కూడా నిర్వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిలో నిర్మించిన కట్టడాలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. తోలుకట్టలో అనేక ప్రభుత్వ భూములు కబ్జాకు గురైతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడడమే తమ లక్ష్యమన్నారు. ఎమ్మార్వో గౌతమ్కుమార్ను కలిసిన వారిలో శివశంకర్ గౌడ్, వెంకటయ్య, యాదయ్య, శ్రీకాంత్, విఠలయ్య తదితరులు ఉన్నారు.

## ఏషియావన్ డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డు డాక్టర్ నవాబు మీర్ నసీర్ అలీఖాన్‌కు ప్రదానం




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** భారత్, కజకిస్తాన్ దేశాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, సాంస్కృతిక సంబంధాలను మెరుగుపరచడంలో డాక్టర్ నవాబు మీర్ నసీర్ అలీఖాన్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక 2024 - 25 ఏషియావన్ డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. ఈయన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు హైదరాబాద్‌లో కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ అవార్డును సౌదీ అరేబియా, ఇండియా, థాయిలాండ్ 20 సమ్మిట్ (ఎస్ఐటీ20) సందర్భంగా న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన 25వ ఏషియన్ బిజినెస్ అండ్ సోషల్ ఫోరమ్‌లో ఇచ్చారు. ఈ అవార్డును డాక్టర్ అలీఖాన్ తరపున ఢిల్లీలోని కజకిస్తాన్ రాయబార కార్యాలయం రెండో కార్యదర్శి, సీనియర్ దౌత్యవేత్త యెర్మెక్ ఐట్మాగంబెటోవ్ స్వీకరించారు. డాక్టర్ అలీఖాన్ భారత్, కజకిస్తాన్ మధ్య రాజనీతి సంబంధాలను బలోపేతం చేయడంలో, కొత్త సహకార అవకాశాలు అన్వేషించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ హెల్త్‌కేర్, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు డాక్టర్ జేసీ చౌదరి, ఆకాష్ హెల్త్‌కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (ద్వారక) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో నిరంతరం కృషి చేస్తున్నారు.

## సోషల్ ఆడిట్ పకడ్బందీగా నిర్వహించాలి



**యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులు కల్పించడంలో ఎక్కడా జాప్యం వహించకుండా సంబంధిత అధికారులు పక్కాగా పనులు చేపట్టాలని జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ కొండయ్య అన్నారు. గురువారం మండలంలోని ఐకెపి కార్యాలయంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి కొండయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడారు. రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం గ్రామాల్లో కూలీలందరికీ పనులు కల్పించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం గ్రామాల్లో కొనసాగుతున్న పనులకు అనుగుణంగా కూలీల సంఖ్యను మరింతగా పెంచడంతోపాటు కూలీలందరికీ నిర్దేశిత పని దినాలు కల్పించాలని అన్నారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి 31వరకు జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై త్వరలోనే జరగనున్న సామాజిక తనిఖీ నిమిత్తమై సోషల్ ఆడిట్ రికార్డులను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సామాజిక తనిఖీ కోసం గ్రామాల్లోని సంబంధిత అధికారులు సహకరించాలని సూచించారు. గత ఏడాది ఉపాధి హామీ పనుల నిమిత్తమై వివిధ రూపాల్లో రూ. 6 కోట్ల 25 లక్షలు వెచ్చించినట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ నిబంధనలు అతిక్రమించి సోషల్ ఆడిట్ లో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఏపీఓ శ్రీలత, ఉపాధి హామీ ఇంజనీరు శివ శంకర్ రెడ్డి, ఏపీవో లింగయ్య, ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కక్షసాధింపుతోనే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు

- అక్రమ కేసులతో గాంధీ కుటుంబాన్ని లొంగదీసుకోవాలని ప్రధాని మోదీ ప్రయత్నం
- టీపీసీసీ ఆధ్వర్యంలో బిజెపి రాజకీయ వేధింపులకు నిరసన
- ఈడి కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్




**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్ల నమోదును ఖండిస్తూ నిరసిసగా గురువారం హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వ నాథం, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ ధర్నాలో పాల్గోని మోదీ ప్రభుత్వని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో మోదీ వేధిస్తున్నారని అన్నారు. నీ అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు. ఈడీ వచ్చినా..మోడీ వచ్చినా తగ్గేదేలే... రాహుల్ గాంధీ పై పెరుగుతున్న ఆరాధన చూడలేక, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక మా పార్టీ అగ్రనాయకులపై కక్షపూరిత కేసులు బనాయిస్తున్నారని అని అన్నారు. బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెట్టే పనిలో ఉన్నారని అన్నారు. స్వాతంత్ర సమరంలో త్యాగం చేసి, భారతదేశ సర్వసంపదను సమకూర్చినది కాంగ్రెస్ పార్టీ అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై పేర్లను ఛార్జిషీట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కాంగ్రెస్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి



**యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు గులాబీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి సభను విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష పిలుపునిచ్చారు. రజతోత్సవ బహిరంగ సభ నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లవ్వడంతో రజతోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ కల్లబొల్లి మాటలతో ప్రజలకు హామీలు ఇచ్చి ఏ హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని విమర్శించారు. రజోత్సవ బహిరంగ సభలతో రాష్ట్ర ప్రభుత్వంలో వణుకు కలిగించేలా గులాబీ దండు బహిరంగ సభకు కదలాలని ఇందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. బహిరంగ సభకోసం అన్ని గ్రామాలకు బస్సులు, ప్రైవేట్ వాహనాలు సమకూర్చనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొనే పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు భోజన వసతి సమకూర్చనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య, మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, మాజీ సర్పంచులు మారోజు శ్రీనివాస్ చారి, ఎండి హాబీబుద్దీన్, జగదీష్ నాయక్, కిషన్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, ఓ యాదయ్య గౌడ్, సింగారం వెంకటయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ నరేందర్, మండలి గోపాల్, కాజు మహమ్మద్, కల్లూరి శివ, కాసాని రవి గౌడ్, బర్ల కృష్ణ, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య

**యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ చట్టంలో ఏళ్ల తరబడిగా పని చేస్తున్న సీనియర్ మేట్లను ఎఫ్ఏలుగా తీసుకోవాలని వారికి పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అంజయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి కి, 7 గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడారు. మాల్, మంతన్ గౌరెల్లి, తమ్మలోనిగూడ, తక్కల్లపల్లి, చింతపట్ల, గడ్డమల్లయ్య గూడ, కేశ్లితాండ, తక్కలపల్లితండాలో వీరంతా ఏళ్ల తరబడిగా సీనియర్ మేట్లుగా పనిచేస్తున్నారని అన్నారు. రెక్కడితేగాని డొక్క నిండని వారు అప్పులు చేసుకొని గ్రామ పంచాయతీల ద్వారా నెలకు 5000 అరకొర వేతనంతో చాలీచాలని జీవనోపాధి కొనసాగిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఎండనక వాననక తిండి తిప్పలు లేకుండా తిరిగి కూలీలతో పని చేయిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్న సీనియర్ మేట్ల కడుపు మాడ్చడం దుర్మార్గం అన్నారు. వెంటనే వారిని ఎఫ్ఏ లుగా తీసుకొని వారికిచ్చే పెండింగ్ జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు కె జంగయ్య సిఐటియు మండల నాయకులు చందు. ఇతర నాయకులతోపాటు సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

## కాలనీవాసులకు మురుగు వాసన నుంచి విముక్తి

## ప్రారంభం కానున్న భూగర్భ డ్రైనేజీ పనులు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జలమండలి జి.ఎం శ్రీనివాస్ రెడ్డి కలిసి బృందావన్ మెడోస్ శ్రీ శ్రీనివాస కాలనీ జక్కిడి నగర్ కాలనీలో పర్యటించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థలేని కాలనీలకు నూతన డ్రైనేజ్ పైప్ లైన్ త్వరలో ప్రారంభమవుతుందని మరియు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరలోనే డ్రైనేజీ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ బృందావన్ మెడోస్, శ్రీ శ్రీనివాస కాలనీ మీదుగా జక్కిడి నగర్ కాలనీ నుంచి బ్యాంక్ కాలనీలోని శ్రీ వైష్ణవి మెడికల్ షాపు వరకు నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన కోసం జలమండలి సిజిఎం శనివారం రోజు వస్తారని మరియు సోమవారం రోజు డ్రైనేజ్ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని జలమండలి జనరల్ మేనేజర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, బృందావన్ మెడోస్ అధ్యక్షులు శశికాంత్, శ్రీ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రంజన్, జక్కిడి నగర్ కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్, కాలనీ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జగన్మోహన్ చారి, శర్మ, మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# హఫీజ్ పేట్ డివిజన్ గంగారంలో బీజేపీ గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో కైతాపురం జితేందర్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ పార్టీ పిలుపుమేరకు, భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా,హఫీజ్ పేట్ డివిజన్,గంగారం గ్రామంలో హఫీజ్ పెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో బీజేపీ గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో డివిజన్ కార్యక్రమ ఇంచార్జ్ లు బీజేపీ రాష్ట్ర నాయకులు బాల్ద అశోక్ , శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కర్నర్ల ఎల్లేష్ పాల్గొని, గంగారం గ్రామంలోనీ బస్తీ దవాఖానలో స్వచ్ఛ భారత్ నిర్వహించి,వసతుల గురించి డాక్టర్ తో మాట్లాడి,సమస్యల వివరాలు సేకరించి,డాక్టర్ నీ శాలువాతో సత్కరించడం జరిగింది,అంగన్వాడి కేంద్రంను సందర్శించి , వసతుల గురించి తెలుసుకొని , సమస్యల వివరాలు సేకరించి , అంగన్వాడి టీచర్ ని శాలువాతో సత్కరించడం జరిగింది,ప్రభుత్వ పాఠశాలను సందర్శించి , వసతుల గురించి తెలుసుకొని , సమస్యల వివరాలు సేకరించి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గారినీ శాలువాతో సత్కరించడం జరిగింది,గంగారం గ్రామ పెద్ద దేవానంద్ యాదవ్ నివాసానికి వెళ్లి వారితో గ్రామంలోని వివిధ విషయాలపై చర్చించి, వారు గ్రామానికి చేసిన సేవలకు , వారిని శాలువాతో సత్కరించడం జరిగింది,బస్తీలో పర్యటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలన గురించి వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది,బస్తీ చౌరస్తాలో బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి, బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది, బీజేపీ సీనియర్ కార్యకర్త శ్రీ మల్లేశం ని శాలువాతో సత్కరించి, బీజేపీ పార్టీకి వారు చేసిన సేవలకు ధన్యవాదాలు తెలపడం జరిగింది.



# ఆర్టిస్ట్రీ-బ్రాండెడ్ జ్యువలరీ షో మలబార్ గోల్డ్, డైమండ్స్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:**మలబార్ గోల్డ్, డైమెండ్స్ వనస్థలిపురం షోరూంలో ప్రవేశపెడుతుంది "ఆర్టిస్ట్రీ షో " బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన. ఏప్రిల్ 18 నుండి 21, 2025 వరకు బంగారం, వజ్రా భరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శిచారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యం లో అంతులేని హుందాతనంతో కూడినవి. నాగషి చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ, ఈ షో యొక్క సందేశం "ప్రతి రత్నంలో కళ" ని బలపరుస్తాయి. ఈ ఆర్టిస్ట్రీ షో కు ముఖ్య అతిధులు గా స్వాతి, యశోద వంశీ వినియోగదారులు, శ్రేయోబిలాషులు, మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంబించారు. ఈ "ఆర్టిస్ట్రీ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25% వరకు తగ్గింపు. రత్నాభరణాలు, అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25% తగ్గింపు. వజ్రాభరణాల వజ్రాల విలువపై 25% తగ్గింపు పొందండి. మలబార్ గోల్డ్, డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగ దారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర రాళ్ల బరువు సకరి బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల, పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు. వజ్రాభరణాల మార్పిడి పై 100శాతం విలువ రు. శాతం



బి. ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఎ ధృవీకరించిన వజ్రా భరణాలు. అక్షయ తృతీయ శుభసందర్భాన్ని పురస్కరించుకొని మలబార్ గోల్డ్, డైమండ్స్ "డివైన్" అనే ప్రత్యేకమైన బ్రాండ్ కింద "తన్విక" అనే కొత్త ఆభరణాల సేకరణను ఆవిష్కరించింది. భక్తి స్ఫూర్తిని జరుపుకునే డిజైన్లతో ఈ ఆభరణాలు రూపొందించబడ్డాయి. దైవత్వం నుండి ప్రేరణ పొంది, నిష్కలంకమైన హస్తకళ ద్వారా జీవం పోసుకున్న ఈ ఆభరణాలు, సేకరణలు అద్భుతమైన కొత్త డిజైన్ల ను అందిస్తున్నాయి. ప్రతి ఆభరణం కాలాతీత సంప్రదాయాలు, ఈ పండుగ కాలం సమృద్ధిని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ మేనేజర్ నాగరాజు, స్టోర్ హెడ్ ఇషాక్, అశోక్, వినియోగదారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గాలివానకు విరిగిన వృక్షాలు ఒరిగిన హోర్డింగ్స్

**చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో గాలి వాన సృష్టించిన బీభత్సవానికి మండల పరిధిలోని మీర్జాగూడ ఖానాపూర్ గేట్ల మధ్య మర్రిచెట్టు విరిగి రహదారికి అడ్డంగా పడింది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. చెట్టుకు రాలిన ఆకులు కలడంతో చెట్టు మొదలు తగలబడింది. దీంతో బలహీన మైన వృక్షం గాలి వానకు నేల కూలింది. సమాచారం అందిన వెంటనే చేవెళ్ళ పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి చెట్టు మొద్దులు తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. అయితే ఈ రహదారిపై ప్రతి యేట ఇలాంటి ఘటనలు జరుగడం సర్వ సాధారణమైది. హోర్డింగ్ లకు ఉన్న ఫ్లెక్సీలు చిరిగి కరెంటు వైర్లపై పడ్డాయి. విద్యుత్ అధికారులు వాటిని తొలగిస్తున్నారు.





## వ్యక్తి అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు



చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): సొంత గ్రామానికి వెళ్తానన్నా వ్యక్తి అదృశ్యమైన ఘటన గురువారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుత్తుల శ్రీలత భర్త వెంకటయ్య వయసు 27 సంవత్సరాలు చేవెళ్ల గ్రామ నివాసి. తన భర్త బుత్తుల వెంకటయ్య తండ్రి సాయన్న వయసు 35 సంవత్సరాలు. వృత్తి వ్యవసాయం. 15వ తేదీ నాడు ఎనిమిది గంటలకు వారి సొంత గ్రామం అయినటువంటి మక్తగూడ వెళ్తానని ఇంట్లో చెప్పి చేవెళ్ల బస్సు స్టాప్ కి వెళ్ళాడని ఆ తర్వాత అతనికి ఫోన్ చేస్తే స్విచాఫ్ రావడంతో తన ఇంటికి వెళ్లి ఉంటాడనుకొని 16వ తేదీన రాత్రి 7 గంటలకు వాళ్ల అత్తకి ఫోన్ చేసి చూడగా ఇంటికి రాలేదని తెలపడంతో గురువారం శ్రీలత చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు సి ఆర్ నెంబర్ 286/2025 కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

## ఘనంగా వ్యాస్ మోడల్ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ సెరిమోని



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు కనకదుర్గ నగర్ రోడ్ నెంబర్ శ్రీ లో గల వ్యాస్ మోడల్ హైస్కూల్లో వార్షికోత్సవ వేడుకలు, గ్రాడ్యుయేషన్ సెరిమోని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పడమటి సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దవాళ్లను గౌరవించాలని సదుద్దేశంతో నానమ్మ తాతయ్యల కు పాదపూజ చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నేటి రోజుల్లో కుటుంబాల విచ్ఛిన్నమై కుటుంబ సభ్యుల మధ్య బంధాలు తెగిపోతున్నాయని, పిల్లలకు తల్లిదండ్రులు నానమ్మ తాతయ్యలు గొప్పతనం తెలియాలని, వారు భౌతికంగా ఉన్నా లేకున్నా పిల్లల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు పడమటి సాయి రెడ్డి, ప్రిన్సిపల్ పడమటి సత్యవాణి, ఇన్చార్జి విశాఖ సంఘ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా బేతాళ స్వామి బోనాలు



అల్లాదుర్గం ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం.. శ్రీ బేతాళ స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం నాలుగవ రోజు బేతాళ స్వామికి ఘనంగా బోనాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా వందలాది మంది భక్తులు బోనాలతో గ్రామ వీధుల గుండా స్వామి వారి నామస్మరణతో ఆలయానికి చేరుకొని భక్తులు బోనాల మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలను తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక పంపిణీ



కేశంపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా నాణ్యమైన ఇసుకను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. గురువారం కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇండ్ల నిర్మాణానికి అత్యధిక వ్యయం ఇసుక కొనుగోలుకే ఖర్చవుతుందనే విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను పంపిణీ చేయాలనే నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అదేవిధంగా నది ఇసుకను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం 400 రూపాయలకే టన్ను అందజేయాలని సంకల్పంతో ఉందని, మరి కొద్ది రోజుల్లోనే నదుల నుంచి సేకరించిన ఇసుకను కొన్ని ప్రాంతాల్లో డంపు చేసి 400 రూపాయల తక్కువ ధరకు అందజేస్తుందని తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గానికి మరో వెయ్యి ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. టిఆర్ఎస్ సర్కార్ స్వార్థపూరితమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందని, గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత పదేళ్లలో రాష్ట్ర వనరులను దోపిడి చేసి, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# భూ భారతితో రైతు సమస్యల పరిష్కారం



కేశంపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూ భారతి రెవెన్యూ చట్టంతో రైతులు, ప్రజల రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో గురువారం రైతులు, ప్రజలకు భూ భారతి రెవెన్యూ చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. భూ భారతి రెవెన్యూ చట్టంతో రిజిస్ట్రేషన్లు, ఆన్లైన్ లో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు తీసుకువచ్చిందని, ఈ చట్టంతో ఇదివరకు జరిగిన ఆన్లైన్ తప్పిదాలను సరిదిద్దుకునేందుకు అవకాశం లభిస్తుందని తెలిపారు. భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రభుత్వం కొన్ని ప్రాంతాల్లోనే పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిందని, రానున్న మరికొద్ది రోజుల్లోనే భూ భారతి చట్టం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుందని తెలిపారు. ధరణితో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు గత బిఆర్ఎస్ సర్కార్ రూపొందించిన ధరణి రెవెన్యూ చట్టంతో రాష్ట్ర ప్రజలు, రైతులు నానా అవస్థలు పడ్డారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ధరణి రెవెన్యూ చట్టాన్ని బంగాళా ఖాతంలో తొక్కి కొత్త చట్టంతో రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తామని ఇచ్చిన హామీ మేరకు భూ భారతి రెవెన్యూ చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పాలకులు వారి స్వలాభం కోసమే ధరణి చట్టాన్ని రూపొందించి ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములను కాజేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ చిత్తశుద్ధి లేకుండా రూపొందించిన ధరణి సమస్యలతో ఎందరో నిరుపేదలు, పేద రైతులు ఇబ్బందులతో పాటు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొందరలోనే రాష్ట్రవ్యాప్తంగా ధరణితో తలెత్తిన రెవెన్యూ సమస్యలను భూ భారతి చట్టంతో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సరిత, మండల ప్రత్యేక అధికారి రాజారత్నం, తాసిల్దార్ ఆజం అలీ, ఇంచార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డిలతో పాటు రాజకీయ పార్టీల నాయకులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



అల్లాదుర్గం ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దుర్గా రెడ్డి లు అన్నారు. గురువారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డిపల్లి, ముసలాపూర్ , అపోజిపల్లి, పాటు ఐకెపి ఆధ్వర్యంలో గడి పెద్దాపూర్ గ్రామంలో రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన సన్న , రకం వడ్లకు 2320 మద్దతు ధర ఉంటుందని, సన్న వడ్లకు 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి , కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, ఏవో రాజేష్, ఆర్ఐ సందీప్, ఏఈవోలు నవీన్, అమృత్, సహకార సంఘం సీఈవో శివ గౌడ్, సాయి, నాగయ్య , నాయకులు నరసింహారెడ్డి, శ్రీనివాస్, కూర్మ నాగయ్య, నర్సింలు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు 23 మేకలు మృత్యువాత పడ్డాయి

**జహీరాబాద్, ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి న్యూస్):** ఝరాసంగం మండల కుప్పా నగర్ గ్రామ శివారులో గురువారము సాయంత్రం 3:30 పిడుగుపాటుకు 23 మేకలు మృత్యువాత పడ్డాయి. కుప్పా నగర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల బాలప్ప తండ్రి లక్ష్మప్ప.తనకున్న మేకలను మేత కోసం గ్రామ పంట పొలాల్లోకి తోలుకు వెళ్లాడు. ఉరుములు మెరుపులు మొదలు కావడంతో ఓ చెట్టు కిందికి వాటిని నిలిపి.ఒక్కసారిగా పిడుగుపడడంతో మేకలన్నీ అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ అధికారులు. పిడుగుపాటుకు మేకలు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పిచ్చకుంట్ల బాలప్ప తండ్రి లక్ష్మప్పకు న్యాయం చేయాలని అధికారులను గ్రామస్థులు కోరారు. మేకలు మృతి చెందిన వార్త విన్న వెంటనే కుప్పా నగర్ గ్రామ సెక్రెటరీ స్వప్న ఎలా జరిగిందని అడిగి తెలుసు కున్నారు. ఝరాసంగం మండల ఎంఆర్ఓ తిరుపతి రావు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు ఝరాసంగం సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఐసిడిఎస్ అధికారులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 17 :** శివ్వంపేట మండలంలోని ఓ తాండకు చెందిన గిరిజన మైనర్ బాలిక(15)కు బాల్య వివాహం చేసేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.విషయం తెలియడంతో గురువారం నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి,శివ్వంపేట మండల సూపర్వైజర్ సంతోష అధికారులతో కలిసి తండాకి వెళ్లి వివాహాన్ని అడ్డుకున్నారు,అనంతరం కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు,బాల్యవివాహాల వల్ల జరిగే అనార్థాలను వివరించారు.బాల్య వివాహాలు చేయొద్దని భవిష్యత్తులో ఆడపిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తాయని వివరించారు,

## ఈదురు గాలులతో భారీ వర్షం





**నర్సాపూర్(ప్రజాజ్యోతి):** మెదక్ జిల్లాలో గురువారం సాయంత్రం 45 నిమిషాల పాటు ఈదురు దారులతో పాటు బదగండ్ల వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని రహదారులు జలమయంగా మారాయి. ఈదురు గాలులతో పట్టణంలోని కొన్ని చోట్ల ఫ్లెక్సీలు నెలకొరిగాయి.

# బాధిత కుటుంబాలకు అండగా



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** శివ్వంపేట మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ఐదు బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, నవాబుపేట గ్రామానికి చెందిన దుగ్గూరు సత్యనారాయణ కు యాక్సిడెంట్ జరిగింది,ఆ ప్రమాదంలో అతని కాలు తీసివేయడంతో అతని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదే గ్రామానికి చెందిన రఘుజి ప్రశాంత్ కంపెనీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరమర్శించారు,మాజీ గ్రామపంచాయతీ సఫాయి కార్మికుడు మేకల పోచయ్య చనిపోవడంతో అతని కుటుంబాన్ని కలిసి మనో ధైర్యం చెప్పారు,ఇమ్రాన్ ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కింద పడటంతో అతని కాలు విరగడం జరిగింది,ఇమ్రాన్ ను పరామర్శించి అండగా ఉంటారని తెలిపారు,అదే గ్రామానికి చెందిన నరాల సహదేవ్ గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరమర్శించారు,ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ శివ్వంపేట మండలంలోని నవాబుపేట గ్రామంలో ఐదు బాధిత కుటుంబాలని పరామర్శించామని తెలిపారు,ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఐదు కుటుంబాలకు 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామని వారు అన్నారు,బాధిత కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని,ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూస్తామని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు అక్బర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి,మహమ్మద్ ఖాన్,వారాల గణేష్,మండల కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు ఇసుగారి అరుణ్,మైనార్టీ నాయకులు షేక్ అలీ, కళ్యాణ్,జహంగీర్,ప్రేమ్ కుమార్,షాదుల్, షబ్బీర్,మహమ్మద్,దుర్గేష్,అజ్జు,నవీన్ చారి,ప్రశాంత్,లోకేష్, నితిన్,కొమ్ము బాబు, శ్రీను,రాజేష్,అఖిల్,నవాజ్,కరీం, కాజా పాషా,శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాధిత కుటుంబాలు పాల్గొన్నాయి

## ఈడి, సీబీఐ ల మీద ఆధారపడి బిజెపి ప్రభుత్వాన్ని నడుపుతుంది





- దేశ అభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం
- రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఈడీ కేసులు
- గాంధీ కుటుంబానికి అండగా యావత్ దేశం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** బీజేపీ ఈడి, సీబీఐ ల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడుపుతుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించి దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించి ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అవినీతికి పాల్పడదల్చుకుంటే వారి చేతిలో ఉన్నటువంటి అధికారం ఎప్పుడో ఉపయోగపడేదన్నారు. కానీ దేశ అభివృద్ధి కోసమే త్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబం అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ బలపడుతుందో, బీజేపీ బలహీనపడే సందర్భంలో పార్లమెంట్ లో బయట నరేంద్ర మోడీ జవాబు చెప్పలేక వ్యతిరేకత వస్తున్న సందర్భంలో కాంగ్రెస్ నాయకత్వాన్ని వేధింపులతో గురి చేస్తుందన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నారు. 80 సంవత్సరాలు ఉన్న సోనియా గాంధీ పై ఇలాంటి వేధింపులు సరైంది కాదన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆరోజు స్వాతంత్రం కోసం పోరాడిందన్నారు. మిత్రపక్షాలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా ప్రత్యర్థులను కక్ష సాధింపు ధోరణి మంచిది కాదు అన్నారు. రాజకీయంగా ఎలాంటి మచ్చలేని కుటుంబాన్ని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన కుటుంబాన్ని ఇలా వేధించడం సరికాదు వారికి దేశం మొత్తం అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా నిరసనలు తెలుపుతుందని పేర్కొన్నారు. దేశం మొత్తం ఆదని అంబానీ లకు అమ్మేసేవారు చేస్తున్న కుట్రలను ఖండిస్తూ గాంధీ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు.

**సుందరీకరణ పనులు పరిశీలన:**

హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆరేపల్లి జంక్షన్ అభివృద్ధి సుందరీకరణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అనంతరం ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు, అక్కు శ్రీనివాస్, పున్న లావణ్య సధి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం ముందు మందు బాటిల్స్

**-మందు బాబులకు అడ్డాగా మార్చుకున్న వైనం**



**తాండూరు ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామ శివారులో గల పల్లె ప్రకృతి వనం ముందు మందు బాటిల్స్ పగలగొట్టి పడేసారు. గ్రామీణ ప్రాంతంలో పార్కులను అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వం లక్షల నిధులు ఖర్చు చేసి పల్లె ప్రకృతి వనం ను అందంగా తీర్చి తీద్దరు. ప్రస్తుతం అది నిరుపయోగంగా మారడంతో మందుబాబులు అడ్డాగా మార్చుకుని తాగిన మైకంలో కాలి బాటిల్స్ పగగొట్టి పడవేశారు . ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలను ప్రస్తుతం ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అసాంఘిక కార్యకలాపాలకు స్థావరాలుగా మారుతున్నాయ%అవ% విమర్శలు ఉన్నాయి. మందుబాబులు మద్యం తాగి సీసాలను అక్కడే పారేసి పగలగొట్టి వెళ్తున్నారు.ఊరికి దూరంగా ఉండటంతో పల్లె ప్రకృతి వనంలోకి వెళ్లడానికి స్థానికులు ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఈదురు గాలులతో వడగండ్ల వాన



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** ఈదురు గాలులతో భారీ వడగండ్ల వాన శివ్వంపేట మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం 45 నిమిషాల పాటు ఈదురు గాలులతో భారీ వర్షం కురుస్తుంది, కొత్తపేట, పిలుట్ల, లింగోజిగూడ, అల్లిపూర్, తదితర గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది, దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాలలో రహదారులు జలమయంగా మారాయి. ఈదురు గాలులు వడగండ్లతో పంటలకు తీవ్రనష్టం జరుగుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు,

## రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** శివ్వంపేట దొంతి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుద్దుల బిక్షపతి వాళ్ళ నాన్న చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది,విషయం తెలుసుకొన్ని మాజీ జెడ్పిటిసి పబ్బు మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారి సొంత నిధుల నుండి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, అదే గ్రామానికి చెందిన బుద్దుల రాములు అనారోగ్యంతో మృతి చెందారని తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించిన నగదు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ కోదాస్ సత్యనారాయణ, మగ్దుంపూర్ తాజా మాజీ సర్పంచ్ సోము అశోక్, మల్లుపల్లి తాజా మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్,ఎండీ లాయక్,కుమ్మరి కృష్ణ, గంగం నరేందర్,వంజరి రాహుల్,చాకలి దశరథ,మేస్త్రి వెంకటేష్,కంచుగారి శ్యామ్,కోదాస్ నర్సింలు,పిట్ల నవీన్,కత్తి గిరిబాబు,షేక్ సాబీర్,కుమార్,పాలాట సురేష్,మంగలి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## ఈదురు గాలులతో చెలరేగిన మంటలు

**నర్సాపూర్(ప్రజాజ్యోతి) :** గురువారం రాత్రి కురిసిన వర్షానికి చెట్టుకు విద్యుత్ తీగల్లో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి.మండల పరిధిలోని చిన్నచింతకుంట గేటు సమీపంలోని రహదారిని ఆనుకుని ఉన్న వేపచెట్టుకు గాలి బీభత్సంతో భారీగా కురిసిన వర్షానికి చెట్టుకు మంటలు చెలరేగాయి.



## ఉపాధి హామీ కూలీల డబ్బులను వెంటనే విడుదల చేయాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు**



**కొమురవెల్లి ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :** కొమురవెల్లి మండలం పోసన్ పల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ ఈ రోజు గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఉపాధి హామీ కార్మికుల అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు గత మూడు నెలల నుండి డబ్బులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎక్కువ మంది ఎస్సీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే ఈ పనికి పోతున్నారని అనేక ఇబ్బందులు ఎదురుకుంటన్నారని ఆయన అన్నారు వెంటనే ఉపాధి హామీ కూలీల డబ్బులు విడుదల చేయాలని ఆయన అన్నారు పనులు చేసే దగ్గర ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి సదుపాయాలు లేవని అదే విధంగా సుమారు మూడు నెలల నుంచి ఉపాధి హామీ కూలీలకు చేసిన పనికి కూలి డబ్బులు రావడం లేదని పనిచేసే ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు కనీసం అక్కడ మంచినీళ్లు పెట్టే వాళ్ళు కూడా లేరు ప్రమాదవశాత్తు ఏమైనా దెబ్బ తగిలితే ప్రథమ చికిత్స చేయడానికి ఫస్ట్ ఎయిడ్ కిట్స్ లేవని వారు ఎండలో పనిచేసే దగ్గర ఎలాంటి పాల్తిన్ కవర్ గాని షేర్ నెట్స్ గాని లేవు గ్రామీణ ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని అదేవిధంగా ఒక రోజుకు ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని పనిచేసే ప్రతి ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వాలని గడ్డపార పట్టి తవ్వే వారికి ఐదు రూపాయలు అదనంగా ఇవ్వాలని గడ్డపార సాన పెట్టడానికి అయ్యే ఖర్చులు గతంలో డబ్బులు ఇచ్చేవారని ఇప్పుడు డబ్బులు ఇప్పుడు కూడా ఇవ్వాలని అప్పుడు ఉపాధి హామీ పనిచేస్తే స్లే స్లిప్పులు ఇచ్చేవారు ఇప్పుడు ఇవ్వడం లేదని ఉపాధి హామీ కూలీలకు రోజుకు ఎంత డబ్బులు పడుతున్నాయో తెలవడం లేదని ఇప్పుడు స్లే స్లిప్పులు ఇవ్వాలని వెంటనే సంబంధించిన అధికారులు గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు అన్ని సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పుట్ట లక్ష్మణ్ పిట్ల కనకయ్య పుట్ట అశోక్ పుట్ట వంశీ పుల శివమ్మ పీట్ల లచవ్వ లక్ష్మీ బోడబట్ల నగవ్వ తదితరులు పాల్గొన్నారు

## కక్షపూరిత రాజకీయలు చేస్తున్నా బీజేపీ

- **దేశం కోసం ప్రాణాలుఅర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిది**
- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**



**చిన్నకోడూర్ ,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** నేషనల్ హెరాల్డ్ సంస్థ విషయంలో కక్ష పూరితంగా ఒక తప్పుడు ఛార్జ్ షిట్ వేస్తూ ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ.మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి. బీజేపీ కివ్యతిరేకంగా నినాదలు చేస్తూమోడీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దేశ స్వతంత్రం కోసం పోరాడి దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంలో పుట్టి చారిత్రత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గాంధీ కుటుంబ సభ్యులు అయినటువంటి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పై కాంగ్రెస్ పత్రిక అయినటువంటి నేషనల్ హెరాల్డ్ సంస్థ విషయంలో మని లండరింగ్ జరిగిందని తప్పుడుగా చిత్రికరిస్తూ కాంగ్రెస్ ఆది నాయకులపై ఒక అక్రమ కేసు పెట్టి కాంగ్రెస్ పార్టీ నీ వంచన చేయాలనీ బీజేపీ పార్టీ కుట్ర చేస్తుందని మండిపడ్డారు.అంతేకాకుండా దేశ చరిత్రలో ఏ పార్టీ చేయని విధంగాఎస్సీ వర్గీకరణ బీసీలకు 42% రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించడంతో పాటు ఇంతటి సాహసోపేతమైన నిర్ణయానికి దేశ మొత్తం ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం మార్చాలని చేస్తున్న కుట్రను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా తిప్పికొట్టినందుకు అందుకు వస్తున్న జనాధారణను జీర్ణించుకోలేని. మోడీ అమిత్ షాలు కాంగ్రెస్ ను ఎలాగైనా వంచన చేసి దెబ్బకోట్టాలని కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడి నీ అడ్డుపెట్టుకొని రాజ్యాంగం .సంస్థలను .దుర్వినియోగంచేయడంసరికాదన్నారు.ఇప్పటికైనా మా కాంగ్రెస్ నాయకులపై పెట్టినఅక్రమకేసులనుఎత్తివేయకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తూ దేశ వ్యాప్తంగా బీజేపీ అనుసరిస్తున్న అధికార దుర్వినియోగ,అక్రమ క్షకసాధింపు చర్యాలను గల్లీ నుండి ఢిల్లీ వరకు ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ కొరిమిరాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి భూపతిరెడ్డి, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జయంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు వినోద్,ఎస్సీ సెల్ జిల్లా మాజీ కార్యదర్శి కనకరాజ్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సింగిరాల .లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్ద

**నర్మేటలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం...**

**( నంగునూరు) ప్రజా జ్యోతి** నర్మెట లో పాలమకుల పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పి ఏ సీ ఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ తిరుపతి సి ఇ ఓ రాజేందర్ , సెంటర్ ఇన్చర్జి యాదగిరి, గ్రామ కార్యదర్శి సురేష్ రెడ్డి , ఏ ఈ ఓ పవన్, నర్మెట ఇన్చార్జులు, చిట్యాల తిరుపతి ,రాయిలి కుమార్,మరియు రైతులు, హమాలి సంఘం పాల్గొన్నారు





## పిడుగు పాటుకు గొర్రెలు మృతి

బొంరాస్ పేట్, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి: మండల పరిధిలో గురువారం రోజు సాయంత్రం వర్షము, పిడుగులు పడ్డాయి. పిడుగు పాటుకు 20 గొర్రెలు మృత్యు వాత పడిన విషాద ఘటన బుర్రీ తండా గ్రామ పంచాయతీ పరిధి లోని మైసమ్మ గడ్డ తండా పరిసర ప్రాంతం లో చేదు విషాదం చోటు చేసుకుంది.తండాకు చెందిన బాధితుడు పీక్యా నాయక్ తెలిపిన వివరాల మేరకు గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులు మరియు గాలి వాన బీభత్సం తో అకాల వర్షం కురిసింది.దీంతో తండా పరిసర ప్రాంతం లోని తన పొలం లో మేత మేస్తున్న 50 గొర్రెలు మర్రి చెట్టు క్రిందకు వెళ్ళాయి.అందజా 6.30 గంటలకు చెట్టు పై పిడుగు పడి 15 గొర్రెలు అక్కడి కక్కడే మృత్యు వాత పడ్డాయి.5 గొర్రెలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడు తున్నాయి. ప్రకృతి ప్రకోపం తో తనకు దాదాపు 2లక్షల రూపాయలు నష్టం కల్గిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నష్ట నివారణకై ప్రభుత్వం ఆర్థికంగా తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

## బురాన్పూర్ వివో ఏ ను తొలగించాలి



బొంరాస్ పేట్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి: బొంరాస్ పేట్ మండల పరిధిలోని బురాన్పూర్ రెండో గ్రామ సంఘం సభ్యులు గురువారం రోజు ఏపీఎం సాయన్న కు వినతి పత్రం ఇచ్చారు.చిన్న సంఘంలో జరిగే ఆర్జీపీలు సంఘ సభ్యుల సభ్యురాలు లేకున్నా పోర్జర్ సంతకాలు చేయించుకోవడం జరుగుతుంది .అని గతంలో కూడా మార్కెట్ అమౌంట్ 4,25,000/-చెక్కులు రాసి దుర్వినియోగానికి పాల్పడిందని గ్రామ సంగం సభ్యులు ఆరోపించారు . కావున ఈమెను వెంబడే తొలగించాలని,మాకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఏపీఎం వివరణ కూరగా.. విచారణ చేపట్టి పై అధికారులకు నివేదిక సమర్పించి.ఈ విచారణలో నిజం రుజువైతే ఆమెపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## మే 1న వేసవి క్రీడా శిబిరాలు ప్రారంభం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): మే 1 నుండి 31 వరకు నారాయణపేట మిని స్టేడియంలో వేసవి క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డివైఎస్ ఓ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో ఉచిత శిక్షణ ఇస్తూ జిల్లా యువతను క్రీడాకారులను జాతీయస్థాయిలో సీనియర్ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. క్రీడా శిబిరాలలో వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు సీనియర్ క్రీడాకారులైతే వారి స్పోర్ట్స్ సర్టిఫికెట్ తో ఈనెల 22లోగా జిల్లా క్రీడా శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారి అర్హతను బట్టి కోచులుగా ఎంపిక చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో వేసవి కరుణా శిధిరాలు నిర్వహిస్తారని దాదాపు పది శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం సాయంత్రం వేళల్లో శిక్షణ ఇస్తారని కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ అథ్లెటిక్స్ కోకో నెట్ బాల్ తదితర అంశాలలో కోచుల ప్రవేశ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## గ్రామాలలో మంచి నీటి సమస్య తలెత్తకుండా చూసుకునే బాధ్యత కార్యదర్శులదే

మోమిన్ పెట్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి : గ్రామాలలో మంచినీటి సమస్య తాలెత్తకుండా చూసుకునే బాధ్యత పంచాయతీ కార్యదర్శిలదేనని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు గురువారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో గ్రామాలలో మంచినీటి సమస్య పారిశుద్ధ్య సౌకర్యాలపై పంచాయతీ కార్యదర్శులకు ఎన్ ఆర్ ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకునే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని అన్నారు గ్రామాలలో పారిశుద్ధ్యం సౌకర్యాలపై ముఖ్య అంశాలను చర్చించారు తమ గ్రామాలలోని అన్ని పాఠశాల భవనాలను కార్యదర్శులు సందర్శించాలని అన్నారు వాడలేని తరగతి గదులు ఉన్నచోట విద్యార్థుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు ఎన్ ఆర్ ఈజీఎస్ సిబ్బంది సంబంధిత పనులను నిష్టతో పరివేక్షించాలన్నారు ఈ సమావేశంలో



డి ఈ రత్న ప్రసాద్ ఎంఈఓ మల్లేశం ఏ ఈ పి ఆర్ ఆర్ ఎం పి ఓ యాదగిరి పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం వెనుకబడేయబడ్డ పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

-ముకుంద నాగేశ్వర్ టీ-జేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా



పరిగి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): హైదరాబాద్ నుండి మన్నెగూడ వరకు గల జాతీయ రహదారి పనులను ఎన్జీటీ(నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ) 25 మార్చి 2025 న కేసును మూసివేసి వెలువరించిన తీర్పులోని సూచనల మేరకు పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని టీ-జేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా ముకుంద నాగేశ్వర్ అన్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గురువారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా జనాభా ప్రాతిపదికన నియోజకవర్గంలో డిగ్రీ తోపాటు గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలను మంజూరు చేయాలని, పరిగికి తెలంగాణ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడంతో పాటు గతంలో మంజూరై అద్దె భవనాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాల అలాగే మైనారిటీ గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించాలని తెలిపారు. సాంకేతిక విద్యాభివృద్ధిలో భాగంగా పరిగిలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను మంజూరు చేసి, పరిగి పట్టణంలో 2015లో మంజూరు చేసిన రైతుబజార్ ను అలాగే 2022లో మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్వెజ్ మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ లో భాగంగా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పనులను, ఏదుల-డిండి ప్రాజెక్టు, నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులతో పాటుగా త్వరితగతిన ప్రారంభించి సకాలంలో పూర్తి చేసి, పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో పాటుగా, నూతన మండలాలుగా దిర్సంపల్లి, కంకల్, మరికల్, వెన్నచెడ్ లను దీనితో పాటు అవసరమగుచోట నూతన గ్రామపంచాయతీలను స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిగి నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నటువంటి వేణుగోపాలస్వామి మరియు సంజీవ స్వామి ఆలయాల అభివృద్ధితోపాటు ఆలయాలకు ఉన్న భూములను సర్వే చేసి భూముల చుట్టూ కంచవేసి, బోర్డులు ఏర్పాటు చేసి భూములను పరిరక్షించాలని, కోరుతున్నామని, అదేవిధంగా లొంక ఆంజనేయస్వామి, దామగుండం, పాంబండ దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలులో భాగంగా జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా,ఉద్యోగ, చట్టసభల్లో రిజర్వేషన్స్ అలాగే ముదిరాజ్ కులాన్ని గ్రూపు బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చే విధంగా చర్యలు చేపట్టి పరిగి నియోజకవర్గంలో 60 శాతం పైగా జనాభా ఉన్న బీసీలకు న్యాయం చేయాలని కోరుతూ 2015 లో శంకుస్థాపన చేసిన రాఘవపూర్ నంచర్ల రహదారి సంపూర్ణంగా పూర్తవడానికి సుమారుగా 8 సంవత్సరాలు పట్టింది, కావున ప్రస్తుత ప్రభుత్వంలో మంజూరైన షాద్నగర్-పరిగి, పరిగి-వికారాబాద్, గడిసింగాపూర్-రంగారెడ్డిపల్లి, రహదారులను త్వరితగతిన సంవత్సరం లోపు పూర్తి చేయాలని అన్నారు. ధరణి వల్ల భూములను కోల్పోయి నష్టపోయిన రైతులకు భూభారతి ద్వారా న్యాయం చేయాలని తెలిపారు. తమిళనాడులోని తిరునల్ వెల్లి రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసిన తర్వాత అక్కడి ప్రజలలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదన్న సమాచారం ఏదైనా ప్రభుత్వం దగ్గర ఉంటేప్రజల ముందుంచి పరిగిలో దామగుండంలో 3000 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ వల్ల పరిగి ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవు అన్న భరోసాను ప్రభుత్వం ప్రజల్లో కలిగించాలని కోరుతున్నాం అని అన్నారు. చెరువుల అభివృద్ధి, పరిరక్షణలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని చెరువుల ఎఫ్.టి.ఎల్ పరిధి నిర్ధారించి హద్దులను ఏర్పాటు చేసి ప్రజలలో చెరువుల పరిరక్షణపై అవగాహన కల్పించి చెరులను ధ్వంసం చేసిన, కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 2018లో శంకుస్థాపన చేయబడి అసంపూర్ణంగా ఉన్న లక్నాపూర్ ప్రాజెక్టు సుందరీకరణ, పూడిక తీత పనులను పూర్తిచేయాలని వికారాబాద్ జిల్లా టీ-జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ కోరారు.

## ఉపాధి పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్

అలంపూర్, ఏప్రిల్ (17 ప్రజా జ్యోతి) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు గురువారం పరిశీలించారు.మానవపాడు మండలం లోని మానవపాడు నుండి చందాపూర్ వరకు రైతులకు ఉపయోగపడే రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు. గ్రామీణ ప్రాంత రైతుల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడే ఈ రోడ్ ఫార్మేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. అలంపూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామంలో పశు కొట్టాల నిర్మాణం,నర్సరీ అభివృద్ధి పనులను పరిశీలించారు.పనుల నాణ్యతను సమీక్షించిన అధికారులు వేగవంతంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలను



సమర్థవంతంగా నిర్వహించి జూన్ నాటికి నర్సరీలోని మొక్కలు కనీసం మీటర్ ఎత్తులో ఉండేలా అవసరమైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అలంపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు పద్మావతి,భాస్కర్,కేజీబీవీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## కేజీబీవీ ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణి సస్పెన్షన్

**-ఉత్తర్వులు జారీ చేసిన డిఇఓ రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్, (టౌన్)ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ కేజీబీవీలో పనిచేసే ఇంగ్లీష్ టీచర్ ఆర్.కళ్యాణిని విధుల నుండి తొలగిస్తూ గురువారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.గత కొన్ని రోజుల క్రితం నాగనూల్ లోని కాస్తూర్బా పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ వేధింపులు భరించలేక కేజీబీవీ లో చదువుతున్న 9వ,తరగతి విద్యార్థిని ఆత్మహత్యా యత్నం చేసిననేపథ్యంలో కేజీబివి విద్యార్థినులు, విద్యార్థి సంఘాలు ఆందోళ చేపట్టిన ఘటనపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయురాలు కళ్యాణిని కేజీబీవీ విధుల నుండి తొలగిస్తూ,ఉపాధ్యాయు రాలిపై విద్యార్థినిలు చేసిన ఆరోపణలను జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణిని కేజీబీవీ విధుల నుండి సస్పెన్షన్ చేసినట్లు డిఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

## హత్య కేసులో నేరస్తునికి 10 సం.ల జైలు శిక్ష

**నేరస్తునికి 10,000/- రూ. జరిమానా**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): గురువారం నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్థుడైన గోపి మల్లేష్ పై హత్య కేసులో నేరము నిరూపణ అయినందున నేరస్తునికి 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 10,000/- వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు విలువరించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని పసుపుల గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు బి.నర్సింహులు అనే వ్యక్తి సొంత అక్క నింగమ్మను అదే గ్రామానికి చెందిన లక్ష్మప్ప అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేయగా వారికి ఇద్దరు కూతుర్లు రేణుక , శిరీష కలరు మా అక్క 10 సం. క్రితం అనారోగ్య కారణాల వల్ల చనిపోయినందున రేణుకను జడ్చర్ల, ఆలూరు గ్రామానికి చెందిన గోపి మల్లేష్ వయస్సు 30. సం.లు చెందిన వ్యక్తికి నాలుగు సంవత్సరాల క్రితం రేణుక తో పెళ్లి చేసి ఇల్లరికం తెచ్చుకోవడం జరిగింది. నిందితుడు పొలం పనులు చేయడం లేదని మా బావ (లక్ష్మప్ప) తరచుగా మందలించేవాడని తేది:14.07.2023 నాడు మా బావ గోపి మల్లేష్ రేణుక పొలం పనులకు కూలి వాళ్లతో వెళ్లగా అక్కడ చెట్టు కింద ఖాళీగా కూర్చున్న గోపి మల్లేష్ నీ ఆవులకు గడ్డి మేతగా వేయమని చెప్పినందున, నాకు మళ్ళీ పని చెప్తావా నేను నిన్ను చంపేస్తే నాకు ఎవరు ఎదురు చెప్పేవాళ్ళు ఉండారాని కట్టేతో తలపై బలంగా కొట్టగా అతడు అక్కడికక్కడే కింద పడగా వెంటనే ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో చనిపోవడం జరిగింది అని మా బావని కొట్టి చంపినందున గోపి మల్లేష్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని 15.07.2023 నాడు మఖ్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై పర్వతాలు కేసు నమోదు చేయగా, సిఐ రామ్ లాల్ కేస్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ నమోదు చేయగా ప్రస్తుత ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, సిఐ రామ్ లాల్ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్,సిడిఓలు భీమ్ రాజ్, కబీర్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదన వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపనైనందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి పై విధంగా తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఎస్పీ అభినందిస్తూ త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, (టౌన్)ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** క్రీడా కారులు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకువాలని ఎమ్మెల్యే డాక్టర్. కూచికుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో "వాంటెడ్ హెల్పింగ్ హాండ్స్ క్లబ్ "ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తల్లి,తమ బిడ్డల ఎదుగుదల కోసం మంచి పోషకాహార అలవాట్లను అమలు చేయాలి: సిడిపిఓ హేమలత

**గద్వాల ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నాగర్ దొడ్డి అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో స్కూల్ డే/ఈసీసీఈ అక్టివిటీస్ నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో మల్దకల్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిడిపిఓ మాట్లాడుతూ,గ్రామంలో ఉన్న గర్భిణీ బాలింతలు,సరైన సమయంలో సరైన పోషకాలతో కూడిన ఆహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా జన్మించి,దృఢమైన పెరుగుదలకు పునాది వేసినట్టుగా ఉంటుందన్నారు.ప్రతి తల్లి తమ బిడ్డల ఎదుగుదల కోసం తప్పని సరిగా మంచి పోషకాహార అలవాట్లను అమలు చేయాలి.ఇంట్లో వండిన ఆహార పదార్థాలని మాత్రమే పిల్లలు కు తినిపించాలని సూచించారు.జంక్ ఫడ్ వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు.సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ,పోషక ఆహారంతో పాటు తగిన ఆరోగ్యం జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రతి ఇంట్లో అందరూ చేతుల పరిశుభ్రతను పాటించాలి.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల హజరు శాతం పెంచుటకు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలన్నారు.స్కూల్ డే సందర్భంగా చిన్నారుల సామర్థ్యాల ను తల్లిదండ్రులు కూడా అంచనా వేసి వారిని అన్ని కృత్యాలలో పాల్గొనేలా రోజు స్కూల్ కి పంపించాలి.3-6సంవత్సరాల వయసులో పిల్లలలో శారీరక,మానసిక,మేదోవికాసం



సంపూర్ణంగా అభివృద్ధి చెందేందుకు కేంద్రాల ద్వారా అందించే పూర్వ ప్రాథమిక విద్య చాలా ముఖ్య మైనదని కావున ప్రతి ఒక్కరూ 3-6 సంవత్సరాల చిన్నారులను నిర్లక్షం చేయకుండా ప్రీ ప్రైమరీ పాటశాలలైన అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి. 7నెలల నుంచి-3 సం.రాల చిన్నారులకు మోతాదు తో కూడిన తగిన కాంప్లిమెంటరీ ఫీడింగ్ దశల వారీగా అందించగలిగితే లోపపోషణ లేని గ్రామంగా చేయవచ్చనీ అన్నారు.అనంతరం అక్షరాభ్యాసం,పోషణ ప్రతిజ్ఞ లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ హేమలత, ఐసిడియస్ సూపర్వైజర్ నాగరాణి, పాల్గొన్నారు.గ్రామ కార్యదర్శి సరిత,ఉపాధ్యాయులు రామకృష్ణ,ఏఎన్ఎం అరుణ, వినోద,అంగన్వాడీ టీచర్ వనజాక్షి,చిన్నారులు, గర్భిణీ,బాలింతలు, కిషోర బాలికలు హజరు అయ్యారు.

## భూభారతి చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 17దప్రజా జ్యోతి :** భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ బాధవర్ సంతోష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలు పై గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కేంద్రంలోనీ రైతు వేదిక కార్యాలయంలో తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ - భారతి,ఆర్ ఓ ఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని భూ భారతి చట్టం ద్వారా భూ రికార్డులలో ని తప్పొప్పులను క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సిబ్బంది ద్వారా సవరించుకోనే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.భూ భారతి చట్టంపై అధికారులు నిర్వ హించే అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆన్నారు.జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ - సేవలో దరఖాస్తు చేసుకోవచ్చుని,ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని,ఒకవేళ పరిష్కరించలేక పోతే చలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని,భూ భారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందని రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదని,భూభారతి పోర్టల్లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు.ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం,రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే,మ్యాప్ తయారీ,పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం,వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేశన్ చేసే ముందు నిర్ణీత కాలం లో విచారణ,భూమి హక్కులు ఏ విదంగా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు,పాసుపుస్తకాలలో భూమి పటం,భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ,భూదార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, అబాది,వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు,రైతులకు ఉచిత న్యాయ సహాయం,గ్రామ రెవెన్యు రికార్డుల నిర్వహణ,మోసపూరితనంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్,అసైన్డ్,ఎండోమెంట్,వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు తదితర అధికారాలు ఉంటాయని వివరించారు.